తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శనివారం నవంబర్ 22 2025 | సంపుటి :03 | సంచిక :142 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

### సీఎం మార్పుపై ప్రచారానికి డీకే శివకుమార్ తెర



కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. (%ఖుతీఅఖ్ఘుఝ చీవఙం)
"మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే దిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. పేజ 2లో ▶

## మమత లేఖ..

### ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్


2లో

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాసి, SIR కార్యక్రమాన్ని నిలిపివేయాలని

- మమత ఆరోపణలు: తమ రాష్ట్రంలో SIR అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని, సరైన ప్రణాళిక, సమాచారం లేకుండా అధికారులు, పౌరులపై రుద్దుతున్నారని ఆరోపించారు.
- బలహీన ప్రాతిపదిక: బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు బలహీన ప్రాతిపదికన సాగుతోందని మమత పేర్కొన్నారు.

## హైదరాబాద్ చేరుకునన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

- వరాహస్వామి దర్శనం
- ఆలయ అధికారుల స్వాగతం
- మంత్రితో కలిసి దర్శనం
- వేదాశీర్వచనం, తీర్థప్రసాదాల అందజేత

తిరుమల, నవంబర్ 21 (సదా మీకోసం) :
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి బయలుదేరి సంప్రదాయం ప్రకారం ముందుగా భూవరాహస్వామిని దర్శించుకున్నారు. పేజి 2లో



4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు



2లో..

## దేశం గర్వించదగ్గ ఫిల్మ్ ఇండస్ట్రీ తెలంగాణలో ఉంది: గవర్నర్




హైదరాబాద్: ప్రసాద్ ఐమ్యాక్స్‌లో ఫిల్మ్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ నార్త్‌ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా రెండు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాలు చాలా వైవిధ్యంతో కూడుకున్నవని అన్నారు. మణిపుర్, అస్సాంలో మంచి ఫిల్మ్ మేకర్స్ ఉన్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ ఇండస్ట్రీ తెలంగాణలో ఉందని కొనియాడారు.


## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్


2లో

ఫార్ములా-ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే.

## క్రేన్ కూలి టీచర్ మృతి.. హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి

- మృతి వివరాలు: పాఠశాల లోపలికి వెళ్తున్న ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్‌పై కూలిన క్రేన్ సామగ్రి పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు.
- హెూంమంత్రి స్పందన: హెూంమంత్రి వంగలపూడి అనిత ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- చర్యలు: అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు మరియు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు.



పాయకరావుపేట టౌన్: శ్లాబ్ సామగ్రి మోసుకెళ్లే క్రేన్ కూలి.. అనకాపల్లి జిల్లాలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్ మృతి చెందడం పట్ల హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. దీనిపై విచారణకు ఆదేశించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పేజి 2లో

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 22 2025

# సంపాదకీయం

## పీకే జీరో నుంచి హీరో కాగలడా

అధునాతన సామాజిక మాధ్యమాల యుగం మనది. మేధాపరమైన చర్చ కంటే- ఒక చిన్న, పదునైన సౌండ్‌బైట్ అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. కనుకనే బిహార్‌లో ఓట్ల లెక్కింపు రోజున, సంచలనాత్మక ఫలితాలపై నా వార్తా వ్యాఖ్య ప్రారంభమవనున్నదని సూచిస్తూ నేను చేసిన ఒక వ్యాఖ్యకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వెన్వెంటనే వైరల్ అయింది. బిహార్ ప్రజాస్వామ్య పోరులో హీరోగా ప్రభవించవలసిన జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ జీరోగా ఉండిపోయాడనేదే నేను చేసిన వ్యాఖ్య. అవును, ఆ వ్యూహ శూరుడు విజయ శూన్యుడుగా మిగిలిపోయాడు మరి. 2014 సార్వత్రక ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రచార వ్యూహాలను రచించి, పీకేగా భారతీయ జనతా పార్టీ శ్రేణులలో ఆదరాభిమానాలు పొందిన ప్రతిభాశాలి ప్రశాంత్ కిశోర్. మోదీ కొలువును వీడి, సొంత మార్గంలో ముందుకు సాగిన అదే పీకే, బిహార్‌లో తనకొక రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు తొలిసారి ప్రయత్నించి, ఘోరంగా విఫలమవడం బీజేపీ శ్రేణులను అమితంగా ఆనందభరితులను చేసింది. అదలావుంచితే పీకే పరాజయంపై నా వ్యాఖ్య ఆయన మద్దతుదారులకు ఏ మాత్రమూ నచ్చలేదు. నాపై కొండెత్తున మండిపడ్డారు. నేనా వ్యాఖ్యను ఎటువంటి దురుద్దేశంతోనూ చేయలేదు. ఇది స్పష్టం. పీకే అభిమానులు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించి, వాటి విజయాలకు కారకుడైన ఈ ప్రతిభాశాలి, రాజకీయ నాయకుడుగా పరిణమించిన తరువాత ఆయన భవిష్యత్తుపై మీడియాలో అనేక ఊహాగానాలు సాగాయి. అంతిమంగా బిహార్ ఓటర్లు తమ తీర్పు చెప్పారు: జన్‌సురాజ్ పార్టీ ఒక్క సీటూ గెలుచుకోలేదు. కేవలం 3.4 శాతం ఓట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో అడగవలసిన సమంజసమైన ప్రశ్న: ఎన్నికల రాజకీయాలలో ఆయనకు తొట్టతొలుతనే విజయం ఎందుకు లభించలేదు? రాజకీయ నాయకుడుగా భవిష్యత్తు లేని వ్యక్తి అని పీకే గురించి ఒక నిశ్చిత అభిప్రాయానికి రావడం సరైన విషయమేనా?మన దేశంలో శీఘ్రంగా అధికారానికి రాగల ఒక కొత్త రాజకీయ పార్టీని నెలకొల్పడమనేది చాలా కష్టం. ఇటీవలి కాలంలో అటువంటి సాఫల్యాన్ని సాధించిన అసాధ్యుడు అరవింద్ కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆ తరువాత పంజాబ్‌లో సైతం తన పార్టీకి అధికారాన్ని సాధించగలిగారు. 'అవినీతిపై భారత్ పోరు' ఉద్యమంలో కీలక పాత్ర వహించడం ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారాన్ని సాధించుకున్నది. పంజాబ్‌లో అకాలీదళ్%-% బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై తీవ్ర అసంతృప్తికి లోనైన సిక్కు ఓటర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి పట్టంగట్టారు. పంజాబ్‌లో అధికారానికి వచ్చే నాటికే ఆమ్‌ఆద్మీ పార్టీ యశో కాంతులు మసకబారాయి. మరిన్ని రాష్ట్రాలలో ఆ పార్టీ విస్తరణ, అధికార సాధన అసాధ్యమైపోయింది. గత శతాబ్ది తుది దశకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి రామారావు అనితర సాధ్యమైన రాజకీయ చరిత్ర సృష్టించారు. అదే కాలంలో అసోంలో వలసకారుల వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన విద్యార్థులు 'అసోం గణ పరిషత్' అనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారానికి వచ్చారు. అయితే వారి అధికార వెలుగులు ఎంతో కాలం ప్రకాశించలేదు.

ఆ తరహా విజయాలు సాధించడం ప్రశాంత్ కిశోర్‌కు అసాధ్యం. ఎందుకని? సామాజిక జీవితంలోను, రాజకీయ వ్యవహారాలలోను కుల అనుబంధాలే ప్రథమ గణ్యత పొందే బిహార్ ఆయన రాజకీయ కర్మక్షేత్రం కావడమే. 2024లో గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్ పార్టీని నెలకొల్పిన క్షణం నుంచి 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసేదాకా ప్రశాంత్ కిశోర్ ప్రజల మధ్యే ఉంటూ వచ్చారు. బిహార్ నలుమూలలా పల్లె పల్లెనూ ఆయన సందర్శించారు. ప్రజలతో సంభాషిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాటినెలా పరిష్కరిస్తుందో ఓటర్లకు ఓర్పుతో, నేర్పుగా వివరించారు. సకల సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యమయ్యే రీతిలో జన్‌సురాజ్‌ను నిర్మించేందుకు ప్రాధాన్యమిచ్చారు.నిజానికి ఆయన రాజకీయ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించే వృత్తిలోనే కొనసాగి ఉంటే మరింతగా కోటీశ్వరుడు అయివుండేవారు. అయినా రాజకీయాలలోకి ప్రవేశించారు. వ్యక్తిగత ఆకాంక్ష, విజయగర్వాతిశయం, చిక్కులను ఎదుర్కొనే తెగువ.. కారణం ఏదైతేనేమి పీకే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదీ ఒక అసాధారణ మార్గంలో. ఎనలేని ఆత్మవిశ్వాసంతో 'జన్‌సురాజ్'ను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సాహసించారు. ఎంతో శ్రమించారు. ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా సముపార్జించుకున్నారు. ప్చ్.. వాటిని ఓట్లుగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. ఓట్లు డిజిటల్ విశ్వం నుంచి ఊడిపడవు. వీధులలో విశ్వసనీయత పొందితేనే అవి లభ్యమవుతాయి. అందుకు ప్రజల నమ్మకం పొందాలి. బహుజన్ సమాజ్ పార్టీని నెలకొల్పిన కాన్షీరామ్ శక్తిమంతుడు అయినప్పటికీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేసేందుకు ఆయనకు చాలా కాలం పట్టింది. ఆయన ఒకసారి సుప్రసిద్ధంగా ఇలా చెప్పారు: 'మొదటి ఎన్నికను ఓడిపోవడానికి పోరాడాను, ఇతరులను ఓడించడానికి రెండోదాన్ని పోరాడాను, మూడోది విజయం సాధించేందుకు పోరాడాను'. మంచి రోజుల్లోను, చెడ్డ రోజుల్లోను ఒక రాజకీయ పార్టీని నడిపే కష్టతరమైన కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలన్నదే కాన్షీరామ్ మాటల సారాంశం. బీఎస్పీ వ్యవస్థాపకుడు అభివృద్ధిపరిచిన కులాధారిత ప్రజాసమీకరణ వ్యూహాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నించారు. అందుకు సామాజిక మాధ్యమాల్లో భారీ స్థాయిలో ప్రచారం చేయడం ద్వారా ఓటర్ల మద్దతును, ముఖ్యంగా బిహార్ సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు పీకే ప్రయత్నించారు. ప్రశాంత్ కిశోర్ రాజకీయాల పట్ల అశేష జనులు ఆకర్షితులయ్యారు, సందేహం లేదు. అయితే ఆయనకు కులపరమైన గుర్తింపు లేదు. సంస్థాగత బలమూ లేదు. ప్రజల ఆదరాభిమానాలను మరింతగా సంఘటితం చేసుకునేందుకు అవసరమయ్యే పటిష్ఠమైన పార్టీ యంత్రాంగం ఆయనకు లేకపోయింది.అరవింద్ కేజ్రీవాల్ తన పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు యువ స్వచ్ఛంద కార్యకర్తలపై ఆధారపడినట్లుగానే పీకే సైతం యువ కార్యకర్తల ఆలంబనతో జన్‌సురాజ్‌ను ఒక సువ్యవస్థిత రాజకీయ సంస్థగా నిర్మించేందుకు ప్రయత్నించారు. ఒక వ్యవస్థాగత వ్యతిరేకిగా ప్రజల మనసుల్లో నిలిచేందుకు ఆరాటపడ్డారు. బిహార్‌లో దశాబ్దాలుగా అధికారం చెలాయిస్తున్న నితీశ్‌కుమార్, లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని తనకు అనుకూలంగా మలుచుకునేందుకు పీకే కృషి చేశారు.

పీకే తన విమర్శనాస్త్రాలను నితీశ్, లాలూ పార్టీలపై పెద్ద ఎత్తున ఎక్కుపెట్టారు. అయితే ఓట్ల సాధనలో వాటి శక్తి పరిమితమైనదే. బిహార్‌లో రెండు ప్రధాన కూటముల (ఎన్డీఏ, ఎమ్‌జీబీ)కు కలిపి మొత్తం ఓట్ల వాటా ఇంచుమించు 80శాతం మేరకు ఉన్నది. కులపరమైన అనుబంధాల ఆలంబనతోనే వాటికీ బలం చేకూరింది. మరి కొత్తగా ప్రవేశించిన రాజకీయ నాయకుడు ఎవరైనా నిలదొక్కుకోవాలంటే ఈ కులపరమైన అనుబంధాలను ఛేదించవలసి ఉన్నది. 'బిహార్ ఫస్ట్' అనే ఆకర్షణీయమైన నినాదం ఎంతమాత్రమూ పనిచేయదు.. ఎందుకని? బిహారీ ఉప జాతీయవాదం కంటే కుల గుర్తింపులు బలంగా ఉండడమే (బిహార్‌లో ఏకీకృత సాంస్కృతిక, భాషా గుర్తింపు లేదు. ఉమ్మడి గుర్తింపు భావాన్ని సృష్టించడానికి ఛత్ పూజ పండుగ లేదా మధుబని పెయింటింగ్‌ల వంటి సాంస్కృతిక చిహ్నాలను ప్రోత్సహించినా ఆశించిన ఫలితాలు సమకూరలేదు). ఓటు వేయవచ్చేసరికి ప్రతి బిహారీ కూడా కుల గుర్తింపునకు ప్రాధాన్యమివ్వడం పరిపాటి. ఎన్నికల ఫలితాలతో ప్రశాంత్ కిశోర్‌కు ఈ కఠోర వాస్తవం అవగతమయి ఉంటుంది.

'యువ' ఓటర్లే తాను ఆశిస్తున్న మౌలిక మార్పుకు దోహదం చేస్తారని ప్రశాంత్ కిశోర్ భావించారు. బిహార్ ఓటర్లలో 22శాతం మంది 18 నుంచి 29 సంవత్సరాల మధ్య వయసులో ఉన్నవారే. అయితే ఇంతకంటే చాలా పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్లు మహిళలు. మన ఎన్నికలలో జయాపజయాలకు వీరే నిజమైన నిర్ణయాత్మక శక్తులు అనడంలో అతిశయోక్తి లేదు. యువ ఓటర్లు ఆదాయ స్థాయి ప్రాతిపదికన చీలిపోయి వున్నారు. అయితే మహిళా ఓటర్లు నితీశ్ కుమార్‌కు అత్యంత విశ్వసనీయమైన మద్దతుదారులుగా ఉన్నారు. రెండు దశాబ్దాల క్రితం తొలుత అధికారంలోకి వచ్చిననాటి నుంచి మహిళలకు ప్రాధాన్యమిస్తూ సంక్షేమ పథకాలే అందుకు ప్రధాన కారణమని మరి చెప్పనవసరం లేదు. మద్య నిషేధం ఎత్తివేత ప్రశాంత్ కిశోర్ ఇచ్చిన హామీలలో ఒకటి. దీనిపై పెద్ద చర్చే జరిగింది. గ్రామీణ మహిళా ఓటర్ల దృష్టిలో అది వివేకవంతమైన నిర్ణయం కాదు. మద్య నిషేధాన్ని మహిళా ఓటర్లు అందరూ సమర్థించారు. ఆర్థిక ప్రయోజనాల కంటే ప్రజారోగ్యం, శాంతిభద్రతలు మొదలైన అంశాలు ఎక్కువ ప్రభావం చూపాయి. బిహార్ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించినప్పుడు యువజనులు పీకే గురించి విశేషంగా మాట్లాడుకోవడం గమనించాను. అయితే మహిళలు ఎవరూ ఆయన గురించి పట్టించుకున్నట్లు ఏ మాత్రం కన్పించలేదు. అంతిమంగా మహిళల ఓట్లే బిహార్ ఎన్నికలలో జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేశాయి.

## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. దీనిపై కేటీఆర్ స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం..**

"ఈ కేసులో ఏమీ లేదన్న విషయం అందరికీ తెలుసు. నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు. ఫార్ములా-ఈ కార్ కేసులో తప్పు చేయలేదని వంద సార్లు చెప్పా. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధం. రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపా జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోంది. దేశంలోనే ఇంత అక్రమ బంధం ఎక్కడా ఉండదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే పరువు పోతుందని రాజీనామాకు అవకాశం ఇస్తున్నారు. దానం నాగేందర్‌తో రాజీనామా చేయిస్తారు. దానంతో రాజీనామా చేయిస్తామని మావాళ్లతో అన్నారు. సాంకేతిక సాకులతో కడియం శ్రీహరిని కాపాడే అవకాశం ఉందేమోనని చూస్తున్నారు" అని కేటీఆర్ అన్నారు.

**పెద్ద భూకుంభకోణానికి తెరలేపారు..**

"పదేళ్లు నేను మంత్రిగా ఉన్నప్పుడు భూముల కోసం చాలా మంది వచ్చారు. డబ్బులు ఇస్తామన్నా కూడా భూమార్పిడికి మేం అంగీకరించలేదు. ఇవాళ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద భూకుంభకోణానికి తెరలేపింది. దీనికి కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. అజమాబాద్ భూముల క్రమబద్ధీకరణకు చట్టం తీసుకొచ్చాం. వంద శాతం రుసుముతో క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చాం. ఇతరుల చేతిలో ఉంటే 200 శాతం రుసుము పెట్టాం. ప్రభుత్వం ఇప్పుడు చౌకగా భూములు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది. 9,292 ఎకరాలు ఎవరి సొత్తు అని సంతర్పణ చేస్తున్నారు?ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. 30 శాతం డబ్బులు చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేస్తామంటున్నారు.

భూముల విషయంలో న్యాయ పోరాటం చేస్తాం. కొనేవారు కూడా చిక్కుల్లో పడతారు జాగ్రత్త. భవిష్యత్‌లో వచ్చేది మా ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలో చిక్కితే కొనుగోలుదారులు నష్టపోతారు. %దీ=వా% హయాంలో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు. అధికారంలోకి వచ్చాక బాధ్యులను వదిలిపెట్టబోం. ఇది రూ.5 లక్షల కోట్ల విలువైన భూకుంభకోణం. రూ.50 వేల కోట్లు వెనకేసుకోవాలని రేవంత్ చూస్తున్నారు. భాజపా నేతలు కూడా ఈ భూకుంభకోణాన్ని అడ్డుకోవాలి" అని కేటీఆర్ అన్నారు.

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినిమాల పైరసీ వ్యవహారంలో ఐబొమ్మ రవిపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. పైరసీ సెల్ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోద చేయగా.. ప్రస్తుతం ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషనల్ వ్యవహారంలో కూడా ఇతడిపై కేసు నమోదైంది. సినీ దర్శకులు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండో రోజు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పైరసీ వ్యవహారంలో అతడికి ఎవరు సహకరించారు..? అతడి వెనక ఎవరెవరు ఉన్నారు..? లేదా ఒక్కడే ఈ వ్యవహారం నడిపాడా..? ఇలా పలు కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. అతడికి సాంకేతిక సహకారం ఎవరు ఇచ్చారన్న విషయంపై కూడా లోతుగా ఆరా తీస్తున్నారు.

## 122 రైల్వేస్టేషన్లలో స్విగ్గీ 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలు




ముంబయి: స్విగ్గీ తన 'ఫుడ్ ఆన్ ట్రైన్' సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా 122 స్టేషన్లలో ఈ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ సేవలను మరిన్ని స్టేషన్లకు విస్తరించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 24 గంటల ముందే ఇచ్చే ప్రీ-ఆర్డర్ సదుపాయాన్ని ఇప్పుడు 96 గంటలకు.. అంటే 4 రోజులకు పెంచింది. దీంతో కస్టమర్లు ప్రయాణానికి ముందే తమకు నచ్చిన ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చని స్విగ్గీ తెలిపింది.

గూగుల్ 'నానో బనానా ప్రో'.. క్షణాల్లోనే స్టూడియో స్థాయి విజువల్స్

కొత్తగా ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, తమిళనాడులో మధురై, రాజస్థాన్‌లో అల్వార్, కేరళలో కోజికోడ్, ఒడిశాలో ఖుర్దా రోడ్, కర్ణాటకలో యశ్వంత్‌పుర్, ఉత్తర్‌ప్రదేశ్‌లో గోండా తదితర స్టేషన్లను చేర్చారు. ఇటీవల పండగ సీజన్‌లో ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించిందని కంపెనీ తెలిపింది. '122 స్టేషన్ల వరకు మా నెట్‌వర్క్ పెంచడంతో పాటు ప్రీ-బుకింగ్ విండోను 4 రోజులకు పెంచాం. దీంతో ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకుని స్థానిక రుచులను ఆనందించే ఆస్కారం ఉంటుంది' అని స్విగ్గీ ఫుడ్ స్ట్రాటజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, కొత్త ఆవిష్కరణల వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన కడియం శ్రీహరి



హైదరాబాద్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు.

పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.

గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.

# మమత లేఖ..

## ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్

మొదటి పేజీ తరువాయి

**బీజేపీ ప్రతిస్పందన: మమత మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే ఆరాటపడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని బీజేపీ విమర్శించింది.**

కొన్ని రాష్ట్రాలు చొరబాటుదారుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ వస్తోన్న డిమాండ్ల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."చొరబాటుదారుల్ని అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం. అంతేగాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు ఆ చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నాయి" అని అమిత్ షా (%ూఎత్ ాష్ఘుష్ట%) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఇక్కడ ఏ పార్టీ, రాష్ట్రం పేరును ఆయన ప్రస్తావించలేదు. కానీ.. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు లేఖ రాసిన నేపథ్యంలోనే భాజపా అగ్రనేత నుంచి స్పందన రావడం గమనార్హం.

ఎక్కడ కృషి ఉంటుందో.. అక్కడే ఫలితం: డీకే పోస్ట్‌కు అర్థమేంటో..?

ఇక తాను రాసిన లేఖలో ఎస్ఐఆర్ గురించి మమత విమర్శలు చేశారు. ఆ సవరణ తమ రాష్ట్రంలో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. కనీస సన్నద్ధత, తగినంత ప్రణాళిక, స్పష్టమైన సమాచారం లేకుండా ఎన్నికల సంఘం అధికారులు, పౌరులపై ఎస్ఐఆర్ రుద్దుతోందన్నారు. బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు అత్యంత బలహీన ప్రాతిపదికన సాగుతోందనడానికి ఇది నిదర్శనమని మమత తెలిపారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ లేఖపై భాజపా స్పందించింది. మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే మమత ఆరాట పడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని దుయ్యబట్టింది.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతిని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతి వెంట రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆమెకు వేదాశీర్వచనం అందించారు. ఛైర్మన్, ఈవో స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, భాను ప్రకాష్ రెడ్డి, సివిఎస్‌వో మురళీకృష్ణ, కలెక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

మొదటి పేజీ తరువాయి

అది వారు హక్కు కూడా..! అధిష్ఠానం వద్దకు వెళ్లొద్దని మేం వారిని ఆపలేం కదా..! ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సీఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సీఎం అయినా.. నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే.. హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం" అని డీకే శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు.

**మళ్లీ మాదే అధికారం!**

2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కారుకు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా దిల్లీకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సీఎంగా శివకుమార్‌ను పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి.

అయితే, అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచీ తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య.. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకే ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య.. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించొచ్చని సీఎం భావించారు. ఇందుకు హైకమాండ్ నుంచి కూడా అంగీకారం లభించినట్లు సమాచారం.

## క్రేన్ కూలి టీచర్ మృతి.. హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలోని రాజానగరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఉపాధ్యాయురాలు దుర్మరణం చెందారు. పాఠశాల ఆవరణలో కళావేదిక నిర్మాణం జరుగుతోంది. దీనికి శ్లాబ్ వేసేందుకు క్రేన్ సాయంతో సామగ్రి పైభాగానికి తరలిస్తున్నారు. ఇదే సమయంలో క్రేన్ కూలి.. పాఠశాల లోపలికి వెళ్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్(45)పై సామగ్రి పడింది. గాయపడిన ఆమెను హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే ఆమె మృతి చెందారు.

## మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి: సీఎం చంద్రబాబు


మొదటి పేజీ తరువాయి

అమరావతి: టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 22 2025

# మూసాపేట యాదవ బస్తీలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ...

**– ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ యాదవ్ బస్తీ మల్లన్న గుడి వద్ద మూర్తి గురుస్వామి కరకమలములతో భక్తి భావంతో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిత్రులు దుర్యోధన స్వామి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి దివ్యదర్శనం గావించిన అనంతరం గణపతి గురుస్వామిచే నిర్వహించిన భజన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప నామస్మరణ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని దుర్యోధన స్వామి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఘనంగా సన్మానించారు.

# ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

# చెరుకు మద్దతు ధర(టన్నుకు 500 రూపాయల బోనస్) గురించి సిడిసి చైర్మన్ కి వినతి పత్రం అందించిన రైతులు



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 21 :**
పట్టణంలోని సిడిసి కార్యాలయంలో చెరుకు రైతులు వారికి కావాల్సిన గిట్టుబాటు ధర మరియు అన్ని పంటల కు ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను చెరుకు పంటకు కుడా(టన్నుకు 500 రూపాయలు) అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చెయ్యాలని స్థానిక జహీరాబాద్ సిడిసి కార్యాలయంలో జహీరాబాద్ చెరుకు రైతులు సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ కు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన సిడిసి చైర్మన్ ముబీన్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు మరియు సంభంధిత శాఖ మంత్రి వర్యులు, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, రైతులు శ్రీకాంత్ రెడ్డి, బిల్లిపురం మాధవ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, భీమయ్య, మొహిజోద్దిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు దగ్గం రైతు కుటుంబానికి భారీ నష్టం

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 21:**
ధనశ్రీ గ్రామానికి చెందిన రైతులు కామన్న. మల్లరెడ్డి ఇల్లు శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లో ఇల్లు మొత్తం మంటల్లో చిక్కుకుంది ఈ ప్రమాదంలో సుమారు రూ. 50 లక్షల విలువైన ఆస్తి, 100 సోయాబస్తలు, నగదు, బంగారం, వెండి ఆభరణాలు కాలిపోయాయి. అగ్ని మాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. రైతు కుటుంబానికి ప్రభుత్వ ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# ఝరాసంగం : ఉండి ఆదాయం రూ. 33.66 లక్షలు,



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 21:**
ఝరాసంగం లోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో 85 రోజుల తర్వాత హుండీలు లెక్కింపు నిర్వహించగా అర్థం రూ.33,66,477 ఆదాయం వచ్చింది ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షకులు రంగారావు, చైర్మన్ చంద్రశేఖర్, ఈవో శివా రుద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మకర్తలు మల్లయ్య స్వామి, శివకుమార్, నవాజ్ రెడ్డి, మల్లప్ప బసయ్య స్వామి, ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్, నారాయణతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# నాడు పాడుబడ్డ భవనం నేడు పెద్దాపెరేషన్ చేసే పేదల ఆసుపత్రి.

**– కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల సేవలు అమోఘం**
**– జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే , డి సి హెచ్ ఎస్ డా రవి బాబు ప్రత్యేక కృషి**

**చర్ల నవంబర్ 21 ( ):**
3 సంవత్సరాల క్రితం పాడుబడ్డ భవనం లాగా ఉన్న చర్ల ఆసుపత్రి నేడు అన్ని వసతులతో నీరుపేద వారికి సంజీవనిలా మారింది. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సహకారం, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక శ్రద్ధ, భద్రాచలం శాసన సభ్యులు డా తెల్లం వెంకటరావు సూచనలు వెరసి చర్ల ఆసుపత్రి పరిసర ప్రజలతో పాటు పక్కనున్న ఛతీస్గడ్ ప్రజల మన్ననలు సైతం పొందుతోంది. కేవలం ఒక సంవత్సర కాలంలో అంచలంచలుగా ఎదుగుతూ కేవలం ఎంబీబీఎస్, డెంటల్ డాక్టర్స్ తో నడిచిన ఆసుపత్రి నేడు నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్స్ తో సేవలు అందిస్తోంది. మారుమూల ప్రాంత మైనా నేపథ్యం లో ప్రత్యేక శ్రద్ధ వహించినా జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ఆసుపత్రి కి కావాల్సిన స్పెషలిస్ట్ వైద్యులు, మౌలిక సదుపాయాలు, డయాలిసిస్ సేవలు, పోస్ట్ మార్టమ్ సేవలు, సానిటేషన్ సేవలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు,



జనరేటర్ ఏర్పాటు కి జిల్లా మంత్రులు, స్థానిక శాసనసభ్యుల సమన్వయం తో ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాలతో స్థానికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. నాడు డయాలిసిస్ కోసం, ప్రసూతి సేవలు, కుటుంబ నియంత్రణ సేవలు, పోస్ట్ మార్టెం సేవల కోసం భద్రాచలం వరకు అరవై కిలోమీటర్లు ప్రయాణించినా రోగులు నేడు స్థానికంగానే సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం పదహారు మంది డయాలిసిస్ రోగులు చికిత్స పొందుతున్నారు. నేడు ఒక రోజే 3 పెద్దపరేషన్ లు జరిగాయి అంటేనే ఆసుపత్రి పట్ల ప్రజల నమ్మకం తెలుస్తుంది. ప్రసూతి వైద్యురాలు శ్రావణి, పిల్లల వైద్యుడు రవి కుమార్, మత్తు డాక్టర్ శివ రామ కృష్ణ



ప్రసాద్, డాక్టర్ రామ్ ప్రసాద్ సమన్వయంతో ఆపరేషన్ కాగా రోగులు ఆపరేషన్ అనంతరం క్షేమంగా ఉన్నారు. పిల్లల వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉండడం నిన్న రాత్రి వనవాసి హాస్టల్ విద్యార్థులకు తీవ్ర గొంతునొప్పి, జ్వరం తో వచ్చిన పిల్లలను రాత్రి పూట కూడా చికిత్స చేయడం తో ఆసుపత్రి సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10 కోట్ల తో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యం లో త్వరలోనే నూతన భవనం తో మరింత సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్ టౌన్ తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 21 :**
పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా,,సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా,,సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు.
ఈ సందర్భంగా డా,,సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను



అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి డా,,సిద్దం.ఉజ్వల్ రెడ్డి చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, టిపిసిసి SC సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ వైస్ యం.పి.పి.రాములు, సిడిసి డైరెక్టర్లు మల్లారెడ్డి, బాణోత్ చందర్, మాజీసోసైటి మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, జహీర్ అరబ్బీ, మాజీ యం.పి.టి.సిలు & మాజీ సర్పంచ్ లు



ఖాసింపూర్ రాజు, జగన్మోహన్, తూంకుట రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, యన్.యస్.యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రాజు నాయక్, మల్లికార్జున్, జుబేర్ పటేల్, నర్సింహా యాదవ్, నిజాం, ముస్తఫా, సిద్దా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై కోర్టు ఆదేశాల ధిక్కరణ కంటెంప్ట్ కేసు వేస్తా...

**– అధికారులపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఫైర్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అక్రమ నిర్మాణం పట్ల చర్యలు చేపట్టని అధికారులపై కోర్టు ధిక్కరణ కింద కేసు వేయాల్సి వస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన
బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయకనగర్ కాలనీలో అనుమతులకు మించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించారు. అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవాలని పదే పదే కూకట్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అప్పటి కూకట్పల్లి జోనల్ కమిషనర్



అభిలాష అభినవ్ ను, ప్రస్తుతం అపూర్వ చౌహాన్ కు కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని తెలిపారు. అభిలాష అభినవ్ చర్యలు చేపట్టాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో హై కోర్టులో కేసు వేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. నెల రోజుల్లో అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి కోర్టుకు తెలపాలని కోర్టు కోరింది. అప్పటికీ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద కేసు వేయడం జరిగిందని తెలిపారు. సుమారు సంవత్సరం గడుస్తున్నా అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి అక్రమ నిర్మాణం పట్ల హైకోర్టు చెప్పిన మాటలను గుర్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అపూర్వ చౌహాన్ ఎట్టకేలకు స్పందించి కూల్చివేతలకు పోలీసు బందోబస్తును ఇవ్వాలని బాలానగర్ పోలీసులకు ఒక లేఖ కూడా రాశారు అన్నారు. కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మళ్ళీ ఒక లేఖను మళ్ళీ బాలానగర్ పోలీసులకు బందోబస్తు విషయంలో రాశారనీ అక్రమ నిర్మాణం కూల్చివేసేందుకు అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల అధికారుల మీద హై కోర్టులో కోర్టు ధిక్కరణ కింద కంటెంప్ట్ కేసు వేస్తానని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.

# సిపిఐ అశ్వరావుపేట మండల సమితి

**– అశ్వరావుపేటలో భూస్వాముల ఆక్రమణలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూముల లెక్కలు తేల్చాలి ౹ సిపిఐ డిమాండ్**
**– ప్రజా ఉద్యమంగా మారుతున్న సిపిఐ నిరసన దీక్ష**
**– నాలుగవ రోజుకు చేరిన నిరసన దీక్ష**

సర్వే నెంబర్ 1228లో పేద ప్రజలను ఇల్లను నిర్దాక్షిణ్యంగా ఎటువంటి సమాచారం లేకుండా కూల్చేయటం తో దానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు న్యాయం చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో అశ్వరావుపేటలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ నిరసన దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలియ చేశాయి. ఎటువంటి సమాచారం లేకుండా నిర్దాక్షిణ్యంగా అర్ధరాత్రి తమ ఇళ్లను కూల్చివేసినందుకు ప్రజలు ఆవేదనను ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించి, వారికి తగిన న్యాయం చేయకపోతే ఈ నిరసన దీక్ష మాకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలసి ప్రజా ఉద్యమంగా మారుతుందని ప్రజలు, సిపిఐ పార్టీ శ్రేణులు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. ఈ నిరసన దీక్షకు మద్దతును తెలియజేస్తూ ప్రజా



నాట్యమండలి వారు ఈ కార్యక్రమంలో ఈరోజు పాల్గొన్నారు. గిరిజన సంఘం నాయకులు వాసం పోలయ్య నిరసన దీక్షలో పాల్గొని సిపిఐ చేస్తున్న నిరసన దీక్షకు మద్దతు తెలియజేశారు, పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడం సరైన పద్ధతి కాదని, ఇదొక రాక్షస చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, వీళ్ళకి న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే సిపిఐ పార్టీతో తో కలిసి ఈ ఉద్యమంలో ప్రయాణం చేస్తామని అన్నారు. అశ్వరావుపేట రెవెన్యూ మోజ లో భూస్వాముల ఆధీనంలో ఉన్న కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఏ విధంగా వారికి కట్టబెట్టారో దానికి ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో సమాధానం చెప్పాలని దానిని పక్కనపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నిర్మించుకున్న గుడిసెలను కూల్చేయటం తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వ భూములను భూస్వాములకు ఏ విధంగా కట్టబెట్టారో సమాధానం చెప్పకపోతే ఈ నిరసన దీక్షను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకు వెళతామని సిపిఐ పార్టీ శ్రేణులు, ప్రజలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, నష్టపోయిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 22 2025

## ముఖ్యమంత్రి కార్యక్రమం సందర్భంగా బి ఆర్ ఎస్ వి నేతల అరెస్ట్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జేఎన్టీయూ యూనివర్సిటీ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందుకు స్థానికంగా ఉన్న విద్యార్థి నాయకులని ముందస్తు అరెస్టులు చేశారు. విద్యార్థులు ఆందోళన చేయనున్న విషయమై సమాచారం రావడంతో

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ ని అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## మంజీరా పైప్ లైన్ సాంక్షన్ అయ్యేందుకు చర్యలు తీసుకుంటా... కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ కాలనీ లో మంజీరా పైప్ లైన్ లేక త్రాగునీరు సమస్య ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి తెలియచేయగా కార్పొరేటర్ కాలనీలో పర్యటించి, సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్రాగునీరు కోసం మంజీరా పైప్ లైన్ నిర్మించే విషయాన్ని ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో మంజీరా పైప్ లైన్ సంక్షన్ చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, నరసింహులు, ప్రకాష్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## సాల్మన్ టు హిలస, లులులో సీఫుడ్ ఫెస్ట్

- అందుబాటులో 60 రకాలకు పైగా ఉత్పత్తులు...
- ఈ నెల 30 వరకు నిర్వహణ...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లిలోని లులు హైపర్ మార్కెట్ లో సీఫుడ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. లులు గ్రూప్ ఉత్తర్ ప్రదేశ్, ఢిల్లీ, తెలంగాణ రీజియన్ డైరెక్టర్ జయకుమార్ గంగాధరన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు 10 రోజుల పాటు ఈ సీఫుడ్ ఫెస్ట్ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజలకు మరిన్ని సీఫుడ్ రుచులు అందించాలనే లక్ష్యంతో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 60 కి పైగా రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చేపలు, రొయ్యలు, లాంటి సముద్ర ఉత్పత్తులతో చేసిన కూరలు, మ్యారినేటెడ్ ఐటెమ్స్, బిర్యానీ, స్నాక్స్ కూడా ఉంటాయన్నారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు ఇండియన్, చైనీస్, కాంటినెంటల్ వెరైటీలు కస్టమర్లకు దొరుకుతాయని వెల్లడించారు.మాల్ రీజనల్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఈ ఫెస్టివల్ లో సాల్మన్ ఫిష్, లాబ్ స్టర్, హిలస, సీర్, బ్లాక్ కింగ్, షార్క్, రెడ్ స్నాపర్ చేపలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. ఇదే కాకుండా ప్రసిద్ధి చెందిన చెఫ్ లతో లైవ్ కుకింగ్, వేలంపాట సైతం ఏర్పాటు చేశామన్నారు. సరసమైన ధరల్లోనే వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు కొత్త రకం ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు,హైదరాబాద్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వచ్చిన అనారోగ్య బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

- హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే జారె





**21.11.2025 – శుక్రవారం**
అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులు చికిత్స పొందుతున్న హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు సందర్శించారు అక్కడ చికిత్స తీసుకుంటున్న ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పరామర్శించి వారికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు రోగుల పరిస్థితి అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడి అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వచ్చినవాళ్లకు మంచి చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు

అదే విధంగా సర్జరీలు అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వం ద్వారా LOC జారీ చేసి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేపించునున్నట్టు తెలిపారు..

## సింగరేణిలో నాణ్యత బొగ్గు సరఫరాలో రెండవ బహుమతి సాధించిన ఆర్జీ-2 ఏరియా



**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
సింగరేణి సంస్థ సిఅండ్ఎండీ ఎన్. బలరామ్ నాయక్ చేతుల మీదుగా అవార్డు జిఎం బండి వెంకటయ్య, పిఓ ఉదయ్ హారిజన్, క్వాలిటీ మేనేజర్ సుభాష్ అందుకున్నారు హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటి కప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని, బొగ్గు రక్షణతోపాటు నాణ్యతకు సమ ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.
ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణితోపాటు ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో తాము నిర్వహించిన సమావేశాల్లో వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ముఖ్యంగా నాణ్యత పెంపుదలతోపాటు బొగ్గు ధరలు, పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగరేణి విజయం వినియోగదారుల విజయమని పేర్కొన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణి వ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. అనంతరం సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బి. వెంకన్న మాట్లాడుతూ సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యలు వివరించారు. నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం-2, మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ క్వాలిటీ కార్పొరేట్ కె. వెంకటరమణ, జీఎం(కో ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, ఏరియాల జీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన భారీ యంత్రాలు, డీజిల్ బూజర్లతో కార్మికుల రక్షణ మరిచిన యజమాన్యం

-సీఐటీయు నాయకులు మేనేజర్ కి వినతి



**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
సింగరేణి ఆర్జీ-2 ఓసిపి-3 నందు గత కొన్ని సంవత్సరాల నుండి కొత్తగా హెవీ మిషనరీలైన డోజర్స్, మోటర్ గ్రేడర్స్, డీజిల్ బ్రౌజర్స్ కొనుగోలు చెయ్యక పోగా, మూతపడిన ఓపెన్ కాస్ట్ గనిలోని పాత ఎక్విప్మెంట్ (మిషనరీ) తీసుకొని వచ్చి స్పేర్ పార్ట్స్ తెప్పియకుండా మెయింటెనెన్స్ చేయించకుండా పనులు చేయించడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గని మేనేజర్ భరత్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ. ... డిజిల్ బూజార్లు కొత్తవి కొనుగోలు చేయక మెయింటెనెన్స్ లేకపోవడంతో రక్షణ రహితంగా పనులు చేపించడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో డోజర్ల పాత్ర చాలా కీలకమని, కానీ ఓసిపి-త్రీ ప్రాజెక్టులో 23 డోజర్లు అందుబాటులో ఉండగా అందులో కేవలం 04 డోజర్లు మాత్రమే వర్కింగ్ కండిషన్లో ఉన్నట్లుగా మిగిలిన డోజర్లన్నీ ఏసీలు తదితర సమస్యలతో, మోటార్ గ్రేడర్ల పరిస్థితి కూడా గత 3 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దీంతో యాజమాన్యం పట్టించుకోవడంలేదనన్నారు. అదేవిధంగా షావల్, డంపర్స్ స్పేర్స్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే యాజమాన్యం స్పందించాలని, లేనియెడల తీవ్ర ఆందోళనలకు చేపడతామన్నారు.
ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అట్ల సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఫిట్ సెక్రెటరీ పర్స వినేష్, షిఫ్ట్ ఇంచార్జ్ ఎరుకల శివకుమార్, బోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఆసియన్, భారత నోబెల్ బహుమతి గ్రహీత... రామన్

- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు





ప్రఖ్యాత తొలి ఆసియన్, భారతదేశ నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర్ వేంకటరమణ రామన్ 55వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారత దేశ గొప్ప భౌతిక శాస్త్రవేత్త రామన్ అని, కాంతి పరిక్షేపణం పై చేసిన కృషి కి గాను 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడని, ఆయన ఆవిష్కరించిన 'రామన్ ప్రభావం' అనే ప్రక్రియ కారణంగా ,పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు కాంతి యొక్క తరంగధైర్ఘ్యం మారుతుందని, ఆయనకు 1954లో భారత ప్రభుత్వం 'భారతరత్న' అవార్డును ప్రధానం చేసిందని, 1888 నవంబర్ 7 న మద్రాసు లో రామన్ జన్మించాడని, కాంతిని ఏదైనా పారదర్శక పదార్థంగా ప్రసరింపజేసినప్పుడు దాన్ని తరంగధైర్ఘ్యం లో వచ్చే మార్పును కనుగొన్నారని, ఈ ఆవిష్కరణకు 'రామన్ ఎఫెక్ట్' అని పేరు పెట్టారని, ఈ పరిశోధనకు గాను 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని, ఆయన నోబెల్ బహుమతి అందుకున్న మొదటి ఆసియన్ మరియు భారతీయుడని, 1954లో భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ను ప్రధానం చేసిందని ఆయన సైన్స్ రంగంలో భారత దేశ అభివృద్ధికి కీలకపాత్ర పోషించారని, రావన్ ప్రభావం కనుగొన్న రోజు అయిన ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని, 1970 నవంబర్ 21 న, రామన్ మరణించాడని" పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి




**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి**
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కళాబృందం ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, శేషారావు అన్నారు. పిట్లం మండలంలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృదం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... సెల్ ఫోన్స్ యూట్యూబ్, ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లలపై జరుగు హత్య,బాల్యవివాహాలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు లోను కాకుండా చదువులపై దృష్టి సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.క్రవిద్యార్థులు మశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుంది అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.డ్రగ్స్ అలవాట్లకు పాల్పడిన వారిని 1908 నెంబర్ కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై రాజప్ప, హెడ్ కానిస్టేబుల్ సాయ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టి హబ్ ప్రతినిధులతో కేయూ వీసి ఎం ఓ యు అవగాహన సమావేశం



**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో :**
కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర టి.హబ్ అవగహన ఒప్పందం లో భాగంగా, హైదరాబాద్. టి. హబ్ ప్రతినిధులు తో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమావేశం నిర్వహించారు, ప్రతిపాదిత అంశాలు చర్చించారు, అనంతరం టి.హబ్ ప్రతినిధుల బృందం కాంపస్ లోని బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీ, కే హబ్ ను సందర్శించారు, టి. హబ్ ప్రతినిధులలో అకాడమిక్ ఇంకుబేషన్ సెంటర్ (ఎ.ఐ.సి.) సి.ఈ.ఓ. రాజేష్ కుమార్ ఎడ్ల, సీనియర్ మేనేజర్ స్వరూప రాణి గొర్రెపాటి, మేనేజర్ చేతన్ కవిటకే, ఎ.ఐ.సి., అసిస్టెంట్ మానేజర్ శ్రవణ ఎర్గాల, ఎ.ఐ.సి., సీనియర్ అసోసియేట్ చైతన్య శ్రవణ ఉన్నారు, వీరి వెంట యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, కే.హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న, డాక్టర్ సిద్ధార్థ

# యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతో దోహద పడతాయి









- బిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 21**
యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. యువజన సాంస్కృతిక పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ**
ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ ఉంటుందని, దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.
యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించని ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.
యువత సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.
సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు.
యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.
స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ పొందిన విద్యార్థులకి సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన
**కళాకారులు తమ కళలను ప్రదర్శించారు. సైన్స్ మేళా ఆకట్టుకుంది.**
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా యువజన, క్రీడ శాఖాధికారి వి.శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్,
జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేనీ శ్రీనివాస్, జిల్లా యువజన అవార్డు గ్రహీత బంధారపు అజయ్ కుమార్, యోగా అసోసియేష్ అధ్యక్షులు సిద్ధారెడ్డి, బాల భవన్ సూపర్ డెంట్ మంజులవాని, గందెకల్పన, కర్రే పావని, యువజన ప్రతినిధులు తోర్తి శ్రీనివాస్, బోనాల సంపత్, రెండ్ల అంజి,గంగిపల్లి సతీష్, కిష్టయ్య, మల్లికా, సుజాత , పలు యువజన మహిళా సంఘాల సభ్యులు, యువతి, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

**జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో గెలుపొందిన వారి వివరాలు:**

జానపద నృత్యం గౌతమి గ్రూప్(లంబాడీ డాన్స్), జానపద గేయం:నక్క శివరాం గ్రూప్, కథ రచన:మౌనిక, పెయింటింగ్:పాయల్, ఉపన్యాసం:వైశాలి, కవిత్వం:నళిని, సైన్స్ మేలా:అక్షయ ,అమూల్య.ప్రతిభ కనబరిచిన ఈ కళాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

# కొడిమ్యాల మండలంలో చెకుముకి సంబరాలు

- ప్రథమ స్థానంలో నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు





**కొడిమ్యాల తెలుగు వెలుగు**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో శుక్రవారం మొదటిసారి చెకుముకి సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రశ్నపత్రాల ను ఆవిష్కరించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి జట్లుగా విద్యార్థులు పాల్గొన్నారు . ప్రథమ స్థానంలో కొడిమ్యాల మండల మోడల్ స్కూల్ విద్యార్థులు కే. అశ్విని, వి . అక్షర , బి. సహస్ర గెలిచారు. ద్వితీయ స్థానంలో కేజీబీవీ విద్యార్థులు నిలిచారు. విద్యార్థులకు మండల విద్యాధికారి ప్రశంసా పత్రాలు అందజేశారు. గెలుపొందిన మోడల్ స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపల్ బి. లావణ్య మరియు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో చెకుముకి సంబరాల మండల బాధ్యులు నాగరాజు మహేందర్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సమస్యలపై స్పందించేది టీబీజీకేఎస్


- టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షులు ఆయిలీ శ్రీనివాసన్



**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎల్లవేళలా సింగరేణి కార్మిక సమస్య పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆర్జీ-2 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఆయిలీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బేస్ వర్క్ షాప్ సందర్శించిన సందర్భంగా కార్మికుల పలు సమస్యలు విన్నవించగా సమస్యల పరిష్కారం గురించి యాజమాన్యంతో మాట్లాడతామని తెలిపారు. టీబీజీకేఎస్ గత గుర్తింపు కార్మిక సంఘంగా ఎన్నో సమస్యలను పరిష్కరించిందని భవిష్యత్తులో కూడా సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు తోడుగా ఉంటుందన్నారు. ఆయన వెంట నాయకులు కమలాకర్, ముక్కెర రమేష్, బెజ్జ రమేష్ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చందర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు విలేఖరి :**
రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని చౌరస్తాలో చిరు వ్యాపారుల గురించి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. శుక్రవారం కాలనీలో ఆయన మాట్లాడుతూ. ..




రామగుండం నియోజకవర్గంలో సుమారు ఎనిమిది వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఆ పనులను చూసి తన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థక మవుతుందని ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే కోరుకొంటీ చందర్ మాట్లాడుతున్నాడని అన్నారు. లక్ష్మీ నగర్లో 32 కోట్లతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్న తరుణంలో అది చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. 12 కోట్లతో వ్యయంతో వివిధ ప్రాంతాలు సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, 89.9 కోట్లతో ఏడు మంచినీటి ట్యాంకుల నిర్మాణం, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి సంస్థ ద్వారా సుమారు 17 కోట్లతో గదుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే ప్రజలు కారు కాల్చి వాత పెట్టే రోజులు ముందు రోజే ఉన్నాయని కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎండి. ఫయాజ్ , బాదె ధశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవక్కపల్లి సమ్మక్క జాతర కమిటీ చైర్మన్ గా సంజీవ రెడ్డి



**బెజ్జంకి, తెలుగు వెలుగు**
బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లిలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సమ్మక్క%-%సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా జంగిడి సంజీవ రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. 2026 జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్ల కోసం దేవక్కపల్లి గ్రామంలో కమిటీ సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఉపాధ్యక్షులుగా రావుల రాజిరెడ్డి, క్యాషియర్‌గా సుదగోని భానుచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రావుల రంగారెడ్డి, జనరల్ సెక్రటరీగా జనగాం ప్రణయ్, ప్రధాన కార్యదర్శిగా అటికం సత్తయ్య ఎంపికయ్యారు.
కమిటీ పూజారులైన జంగిడి దేవారెడ్డి, అనుష్, జనగాం లింగయ్య, నర్సవ్వ, జనగాం సతీష్, అశోక్, కాదసి అఖిల్ సమావేశంలో పాల్గొన్నారు. జాతర నిర్వహణలో అందరూ సమన్వయంతో పనిచేయాలని కమిటీ నాయకులు సంకల్పించారు.

# హొటల్ ను తొలగించి గ్రంధాలయం నిర్మించాలి..



**బెజ్జంకి, తెలుగు వెలుగు**
బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నడుస్తున్న అనుమతి లేని హొటల్‌ను తొలగించి, ఆ స్థలంలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే గ్రంథాలయం ఏర్పాటు చేయాలంటూ గ్రామస్తులు గురువారం పిర్యాదు చేశారు. జూన్ 3, 2025న పంచాయతీ కార్యదర్శికి ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో, ఈరోజు మళ్లీ ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు గ్రామస్తులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బెజ్జంకి రాజయ్య, బర్ల ఇస్తరి, బర్ల లింగయ్య, బెజ్జంకి పోశమల్లు, సంపతి, బర్ల బాబు, జనగాం రాజ్‌కుమార్, కాంపెల్లి నరేష్, బెజ్జంకి సతీష్, బండి శేఖర్, రాజు, శ్రీను, అరవింద్, మధు, కిరణ్, ఎదురు అనిల్, ప్రణయ్, బొనగిరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**బెజ్జంకి, తెలుగు వెలుగు**
బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చెన్నాడి లింగారెడ్డి, బెజ్జంకి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుర్మ రామకృష్ణారెడ్డి, నిమ్మ తిరుపతిరెడ్డి, కత్తి చంద్రయ్య, జేరుపోతుల నర్సవ్వ కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని దాచారం గ్రామానికి చెందిన చెందిన పెద్దాల మల్లవ్వ, గాజుల సరస్వతి, జంగపల్లి బాలయ్య ల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాల సభ్యులు ఉన్నారు.

# మత్స్యకారుల హక్కులకై పోరాడాలి




- మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి

**మంథని, తెలుగు వెలుగు**
పార్టీలకు అతీతంగా మత్స్యకారుల హక్కులపై పోరాడాలని మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా



మంథని మత్స్యశాఖ అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ ముదిరాజ్ ను ఘనంగా శాలువా తో సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రగతి మత్స్యకార సేవ సమితి వ్యవస్థపాక అధ్యక్షులు ఉస్థం శ్రీనివాస్ ముదిరాజ్ ప్రణాలిక కమిటీ చైర్మన్ నూనె రాజేశం ముదిరాజ్ మత్స్యకార సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ మత్స్య కారులను ప్రభుత్వం చిన్న చూపు చూడకుండా సకాలంలో ఉచిత చేప పిల్లల పంపిణీ జరిగేలా చేసి నూతన పథకాలను అందించి ఆర్థికంగా ప్రోత్సహించాలన్నారు.
అనంతరం ప్రపంచ మత్స్యకారులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలకు అతీతంగా మత్స్యకారుల హక్కులకై అందరు కలసికట్టుగా పోరాడాలని తెలిపారు.

# బాల్య వివాహా రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం



**జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 21**
జగిత్యాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) లో ఈరోజు బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో(జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, నుండి ఉద్యోగులు) బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
పాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. బైక్ కావాలా భవిష్యత్తులో ఇలా పైకి ఎదగాలి అనే విషయాలు సూచించారు, చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , శ్రీ సురేష్ (ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలల పరిరక్షణ విభాగం) శ్రీమతి అశ్వినిజిల్లా కోఆర్డినేటర్ (మహిళా సాధికారత కేంద్రం) పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు పాఠశాలల సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 22 2025

# పోషణ, ఆరోగ్యంపై "శుక్రవారం సభ"లో అవగాహన

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 21**

శుక్రవారం సభలో పాల్గొని మహిళలు తమ ఆరోగ్యం పిల్లల పోషణ పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ అంగన్వాడి కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతోందని అన్నారు.

సృజనాత్మకతతో అంగన్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాలతో మంచి ఫలితాలు వస్తున్నాయని,





తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి కచ్చితంగా హాజరు కావాలని సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత పరీక్షలు చేయించుకున్న అనేకమందిలో రోగ నిర్ధారణ ముందుగా గుర్తించారని, తద్వారా ఉచిత వైద్య సేవలు పొంది కోలుకున్నారని తెలిపారు.

అంగన్వాడి చిన్నారులు కథలు, పాటలు చెప్పి ఆకట్టుకున్నారు. గర్భిణీలు, బాలింతలు సభలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు సొంత ఇంటి కల సకారం చేయడమే లక్ష్యం

**– మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**
**– వీరాపూర్ లో అట్టహాసంగా గృహప్రవేశాలు**

**బెజ్జంకి, తెలుగు వెలుగు**

ఇండ్లు లేని పేదలకు సొంత ఇంటి కల సహకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన వీరాపూర్ గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గురువారం అట్టహాసంగా గృహ ప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి పథకం కింద వీరాపూర్ ను పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని, అందులో భాగంగానే సొంత ఇల్లు లేని నిరుపేదలకు వందశాతం గృహాలు మంజూరు చేశామన్నారు.





ప్రస్తుతం నలుగురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లో సుఖశాంతులతో ఆనందకరమైన జీవితం గడపాలని, అన్ని శుభాలే చేకూరాలని ఎమ్మెల్యే అభిలషించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

బెజ్జంకి మండలానికి 21విడుతలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. గురువారం వీరాపూర్ గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు 3.73 లక్షల చెక్కులను ఆయన అందజేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్ బైర సంతోష్, రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, పులి సంతోష్, సుధీర్, దేవదాస్, గూడెల్లి శ్రీకాంత్, శరత్, సాదిక్, చెన్నారెడ్డి, హరికృష్ణ, లబ్ధిదారులు, వారి బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా నిలిచిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలి...

**– అర్ధనగ్న ప్రదర్శనతో బీ ఆర్ ఎస్ నాయకుల నిరసన**
**– నాయకుల. పోలీసుల మధ్య తోపులాట**

**బెజ్జంకి, తెలుగు వెలుగు**

మండలంలో అసంపూర్తిగా ఉన్న రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం అర్ధనగ్న ప్రదర్శన, నిరసన కార్యక్రమం ఉద్రిక్తత సృష్టించింది. మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బేగంపేట్ గ్రామం నుండి బెజ్జంకి మండల కేంద్రం వరకూ నిరసనకారులు ర్యాలీ చేపట్టారు. బెజ్జంకి లో పోలీసులకు, నాయకులకు తోపులాట జరిగింది. వెంటనే నాయకులను అదులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

**అసంపూర్తి రహదారులపై బీఆర్ఎస్ ఆగ్రహం**

బేగంపేట్%–%బెజ్జంకి%–%పోతారం



ఎక్స్ రోడ్,
బెజ్జంకి%–%గుండారం%–%కిష్టాపూర్,
గుండారం%–%పేరకబండ%–%చౌడారం,
బెజ్జంకి%–%కల్లేపల్లి%–%రేపాక,
బేగంపేట్%–%వడ్లూర్%–%ఖాసింపేట,
వీరాపూర్%–%బేగంపేట్,
దేవక్కపల్లి స్టేజి%–%వరుకోలు బ్రిడ్జ్,
బేగంపేట్%–%గునుకుల కొండాపూర్
పలుచోట్ల రహదారి పనులు సంవత్సరాలుగా పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నేతలు విమర్శించారు.

**ఎమ్మెల్యేపై మండిపడ్డ నాయకులు**



ప్రయాణ సౌకర్యాల కోసం వేచి చూస్తున్న ప్రజలకు రోడ్లు వెంటనే వేస్తామని చెప్పిన హామీలన్నీ అమలు కావడం లేదని, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రెండు సంవత్సరాలుగా రోడ్లు వేస్తామని మాటలు మాత్రమే ఇస్తూ కాలయాపన చేస్తున్నారంటూ మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన పనులు తప్ప ఇప్పటి ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో ఒక్క అడుగు ముందుకు వేయలేదని విమర్శలు గుప్పించారు. మమ్ములను పోలీస్ స్టేషన్ లో పెట్టి ఈ రోజు ప్రోగ్రాంలో పాల్గొనవచ్చు మాకు క్షేత్రస్థాయిలో దొరకర అని ఎమ్మెల్యేను ఉద్దేశించి పలు విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**నిరసనకారుల అరెస్టులు**

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించిన అనంతరం ఉద్రిక్తత నెలకొనగా, ఏసిపి రవీందర్ రెడ్డి, సిఐ శ్రీను ఆధ్వర్యంలో ఎస్సై సౌజన్య సహా పోలీసులు భారీగా మోహరించారు. అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని కోహెడ సహా పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు.

మండల వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న రహదారి సమస్యపై ఈ నిరసన మరింత చర్చనీయాంశం అయ్యింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

**– డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం**
**– కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు**

**తెలుగు వెలుగు రాజన్నసిరిసిల్ల,నవంబర్21**

జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు.

మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతుకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళు తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

# చెకుముకి సైన్స్ సంబరాలలో కేరళ స్కూల్ విజయకేతనం.




**తెలుగు వెలుగు రుద్రంగి నవంబర్ 21**

స్థానిక రుద్రంగి మండల కేంద్రంలో తేదీ 21/11/2025 రోజున జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ సంబరాలలో ప్రైవేటు సెక్టారూ విభాగంలో మొదటి స్థానాన్ని మన కేరళ హై స్కూల్ కి చెందిన పిల్లలు, (గండి గోపీనాథ్ 10%ష్ట్ర%. పోతురాజు సాయి మని 9%ష్ట్ర%. గడ్డం శ్రీక్షిత 8%ష్ట్ర%.)కైవసం చేసుకోవడం జరిగింది. ఈనెల 28వ తారీకు జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు సెలెక్ట్ కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాబు నంబియార్ మాట్లాడుతూ పిల్లలకు బట్టి పద్ధతిలో చెప్పడం ఇకనైనా మానుకొని పిల్లలకు వారికి అర్థమైన రీతిలో బోధించడం ద్వారా పిల్లలకి రాబోవు రోజుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లతికా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# ప్రొద్దుతిరుగుడు విత్తనాలపై వంద శాతం సబ్సిడీ




**బెజ్జంకి, తెలుగు వెలుగు**

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ సీడ్స్ పథకం కింద, యాసంగి సీజన్‌లో ప్రొద్దుతిరుగుడు పంట సాగు చేయదలచిన రైతులకు 100 శాతం సబ్సిడీతో విత్తనాలు ప్రభుత్వం అందజేస్తోంది.

నూనె గింజల ఉత్పత్తిని పెంచడం మరియు నూనె దిగుమతులను తగ్గించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తెల్లాన్ టెక్ సన్–1 అనే అధిక దిగుబడి రకాన్ని రైతులకు ఉచితంగా అందిస్తోంది.

ఈ పథకం కోసం బెజ్జంకి మండలానికి 200 ఎకరాల మేర విత్తనాలు కేటాయించబడ్డాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని యాసంగిలో ప్రొద్దుతిరుగుడు పంట సాగును ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారి బీ సంతోష్ తెలిపారు.

# బెజ్జంకి లో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



**బెజ్జంకి, తెలుగు వెలుగు**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని బెజ్జంకి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, మత్స్య పారిశ్రామిక శాఖ సొసైటీ మండల అధ్యక్షులు అక్కరవేని పోచయ్య ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులందరికీ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ.. సమాజ అభివృద్ధికి అన్ని వర్గాలు ఒక్కటిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, చిరకాల కోరిక అయిన BC-D నుంచి BC-A గ్రూప్‌కు ముదిరాజ్‌లను మార్చాలని ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.చేపల వేటలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, 50 ఏళ్లు పూర్తి చేసిన మత్స్యకారులకు పెన్షన్ అమలు చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ సమాజానికి తగిన మేర సీట్లు కేటాయించాలని పోచయ్య డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో రావుల కనకయ్య, వంకాయల లింగయ్య, కోడూరు రాజమల్లు, కొమురయ్య, మంద కొమురయ్య, బర్ల రాజయ్య, అక్కర వేణు, మల్లేశం, కోడూరు రాజయ్య, పండగ ఎల్లేష్, కోడూరు లింగం, గుల్ల సంజీవు, జంగమల్లేశం, పండగ పరశురాములు, మహేష్, కోడూరు రమేష్, అక్కర వేణి రవి, బర్ల శ్రీధర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయిబాబా ఆలయంలో భక్తి కార్యక్రమాలు



**మంథని, తెలుగు వెలుగు**

శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సత్య సాయి దేవాలయం ధార్మిక సేవా సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీ గంగా రాధా కిషన్ ఆధ్వర్యంలో శ్రీ భగవద్గీత, లలితసహస్రనామ పారాయణము, విష్ణుసహస్రనామ పారాయణము, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 21**
మహాత్మానగర్లో శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ఊరేగింపు.ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి .తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తకంగా పూజలు



నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి,



పుణ్యాహవాచనము, ఆచార్యది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హెూమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హెూమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన వైధిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ఆలయ విస్తరణ పనులకు అడ్డంకి

- దక్షిణం వైపు చేపట్టిన పనులను అడ్డుకున్న వ్యాపారస్తులు,భవన యజమానులు
- పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్
- నోటీసులు ఇవ్వకుండా పనులు చేపట్టడంపై ఆందోళన

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను శుక్రవారం ఆలయానికి దక్షిణం వైపు ఉన్న వ్యాపారస్తులు, వాణిజ్య భవన యజమానులు అడ్డుకొని నిలిపివేశారు. దక్షిణం వైపు ఉన్న ప్రధాన రహదారిలో 25 అడుగుల మేర ఆలయ విస్తరణకు ప్రతిపాదనలు చేసి వినియోగిస్తుండడంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా భారీ యంత్రాలతో అధికారులు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు.



రహదారిపైకి విస్తరణ పనులు రావడంతో రోడ్డు చిన్నగా మారి తమ వ్యాపారాలను, నివాసాలను కోల్పోతామని, ఇందుకు సంబంధించి రహదారి ఎన్ని అడుగులు ఉండాలో ముందుగా నిర్ణయించిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో ముందుగా తమకు నోటీసులు జారీ చేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా పనులు చేపడతారంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు భవన యజమానుల



ఆందోళనలతో దక్షిణం వైపు రోడ్డుపై గందరగోళం నెలకొంది. దీంతో పట్టణ సిఐ వీరప్రసాద్ పోలీస్ సిబ్బందితో రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులతో మాట్లాడి అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని, మీకు ఏమైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులతో కానీ, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.దీంతో చేసేదేమీ లేక కాంట్రాక్టర్ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.

# విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్స్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 21:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్స్ నీ వెంటనే సస్పెండ్ చేయాలని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని మండల పట్టణాలలోని షెడ్యూల్ కులాల, వెనుకబడిన తరగతుల వసతి గృహాలలోని వార్డెన్స్



విద్యార్థులకు అందుబాటులో లేకుండా వ్యక్తిగత పనులు చేసుకుంటూ, విధులకు గైహాజరవుతున్నారని, అధికారులకు మాత్రం హాజరవుతున్నట్లు చూపించుకుంటున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనం అందించకుండా సరిపడు భోజనం పెట్టకుండా వేసినంత తినాలి అంటూ బెదిరిస్తూ, విద్యార్థుల డొక్కలను మాడుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెనూ ప్రకారం, సరిపడు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించాలని అడిషనల్ కలెక్టర్ ని ఆయన కోరారు. అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని, విద్యార్థుల వసతి గృహాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మామిడిపల్లి హేమంత్, గొడిసెల ప్రణీత్, కట్ల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

- విద్యార్థులకు అందించే అల్పాహారం పై ఆగ్రహం
- నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్కృత పాఠశాలను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భోజనం, ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



విద్యార్థులకు అందించే అల్పాహారం పై ఆగ్రహం

విద్యార్థులకు ఉదయం టిఫిన్ రూపేనా అందించేందుకు తయారు చేసిన కిచిడీని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కిచిడి బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు



నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమేష్, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం వాల్ పోస్టర్ ఆవిష్కరణ .

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 21**
హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అన్నం పరబ్రహ్మస్వరూపం దానిని వృధా చేయడం మహా పాపం అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నం వృధా చేయకూడదని ఆకలితో అలమటిస్తున్న ఎంతోమందికి అన్నాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రతిరోజు కోరుకోవాలని తెలిపారు. ధనపురి సాగర్ మాట్లాడుతూ భారతదేశంలో 19 కోట్ల మందికిపైగా ఒకపూట భోజనం లేక అలమటించే వాళ్ళు ఉన్నారని దీనినీ మనమందరం గుర్తుంచుకొని ఆహారం వృధా చేయకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిది అని, ఒక కేజి బియ్యం మన చేతికి రావడానికి సుమారుగా 2500 నుండి 4 వేల లీటర్ల నీళ్లు అవసరం అవుతాయని, ఆహారాన్ని వృధా చేస్తే పరోక్షంగా మనం నీళ్లను కూడా వృధా చేసినట్టే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు రాజమౌళి, మహేష్, జి. శ్రీనివాస్ సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి




- TWJF ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి ఆసిఫాబాద్ జిల్లా: నవంబర్ 21**
గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు ల సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సురేందర్ రావు, పర్వతి రాజశేఖర్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అడ్ హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాం చందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పెండింగ్ లో ఉందని, గతం లో హెల్త్ కార్డులు ఇచ్చినా అవి ఆసుపత్రులలో అనుమతించడం లేదని అన్నారు. అక్రెడిటేషన్ ల కాలపరిమితి ముగిసి ఏడాదిన్నర గడిసినా నూతన కార్డులు మంజూరు చేయడం లేదని, కొత్త కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ జర్నలిస్టు లకు ఫించన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, ఘనపురం మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లూరి సంతోష్, ఉపాధ్యక్షులు ఏం. రవి, నాయకులు దాసరి లక్మన్, పిట్టల నాగేందర్, బర్ల కిరణ్, అబ్దుల్ సమీర్, బి . రాజు, బి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రామడుగు మండల శిల్పకళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 21**
తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆదేశాల మేరకు జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చంటి శ్రీనివాస్, ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్ , జాగృతి సీనియర్




నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ,కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . కరీంనగర్ జిల్లా రామడుగు మండలం శిల్పులకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందిన ఇక్కడి కళాకారులు శతాబ్దాలుగా తమ వారసత్వ వృత్తిగా విగ్రహాలు ,దేవాలయ శిల్పాలు, సాంస్కృతిక శిల్పాలు ,చెక్కుతూ తెలంగాణ సాంస్కృతి పరంపరను నిలబెట్టారు. అంతటి కళా నైపుణ్యం ఉన్న వారు ఇప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అన్నారు.రామడుగు మండలంలోని శిల్ప కళాకారులు కళాకారులుగా 50 ఏళ్ల క్రితం గుర్తించినప్పటికీ వారికి ఎలాంటి నెలవారి పింఛను రాలేదని వారికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉచిత విద్యుత్ కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. రామడుగు శిల్పకళ అభివృద్ధి పథకం పేరుతో వర్క్ షాపులు ,మార్కెట్ లింకులు ,ఎగుమతుల ప్రోత్సాహ కార్యక్రమాలు, ఏర్పాటు చేయాలి. రామడుగు శిల్ప కళాకారులను అధికారికంగా ప్రత్యేక కళాకారుల వర్గంగా గుర్తించి రేషన్ కార్డు, ఆర్టిస్ట్ ఐడి కార్డు ,భీమ, తదితర సదుపాయాలు కల్పించి వారి సమస్య పరిష్కరించకపోతే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో వారి పక్షాన పోరాడుతామని అన్నారు.

## నిస్సహాయ వృద్దులకు అండగా భరోసా..

- తండ్రి జ్ఞాపకార్థం వాకింగ్ స్టిక్స్,స్టాండ్స్ అందజేసిన మస్తాన్ కుటుంబ సభ్యులు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 21:**



రామగుండం రామ్ నగర్ ఉడియాకాలనీలో శుక్రవారం స్వర్గీయ మస్తాన్ జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు, భరోసా నిర్వాహకులు నిరుపేద నిస్సహాయ వృద్దులకు నడవడానికి సౌకర్యవంతంగా



ఉండాలని వారికీ వాకింగ్ స్టిక్స్ తో పాటు వాకింగ్ స్టాండ్స్ అందజేశారు. అనంతరం మస్తాన్ కుటుంబ సభ్యులు భరోస నిర్వాహకులు మాట్లాడుతూ నాన్న నిసహాయులకు మన వంతుగా సహాయ సహకారాలు అందజేయాలని, నిస్సహాయలకు అందించే సహాయం ద్వారా వచ్చే ఆనందం వెలకట్టలేనిదని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం మా కనీస బాధ్యత అని మాట్లాడుతూ స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ కుటుంబ సభ్యులతో పాటు భరోసా నిర్వాహకులు, స్థానిక సంఘ సేవకులు పల్లికొండ రాజేష్, గున్నాల శ్రీనివాస్, జమీర్, కళాకారుడు, గాయకుడు గుర్రం అంజయ్యతో పాటు లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కు గజమాలతో సన్మానం

- సన్మానించిన ట్రాక్టర్స్ యజమానులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజమాలతో మహాలింగేశ్వర గార్డెన్స్ లో ఘనంగా సన్మానించారు. అనంతరం వేములవాడ




పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్, లిక్కిడి జితేందర్ ఆధ్వర్యంలో 50 మంది ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విప్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 22 2025

## వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి

– జగిత్యాలకు బదిలీ అయిన శేషాద్రిని రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీగా కొట్టే రుత్విక్ సాయి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ లను బదిలీ చేపట్టగా,వేములవాడకు ఏఎస్పిగా రుత్విక్ సాయిని కేటాయించింది. ఇక్కడ ప్రస్తుతం పని చేస్తున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ని జగిత్యాల కు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## బీసీలకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు కల్పించాలి

– ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు నరేందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. శుక్రవారం పంచాయతీ ఎన్నికలను 42 శాతం బీసీలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కేబినెట్లో నిర్ణయం తీసుకొని,ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేయడాన్ని నిరసిస్తూ వేములవాడ బీసీ సంఘం కార్యాలయం ముందు వివిధ బీసీ సంఘాల నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిభా పులే చిత్ర పటాలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పరమైన రిజర్వేషన్లను ఉపసంహరించుకోవాలని, చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా శాస్త్రీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది,బీసీ నేత నేరెళ్ల తిరుమల్ గౌడ్, పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపుకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ నేతలు కదారి రాములు, చింతలకోటి రామస్వామిగౌడ్, మారం కుమార్, లింగంపల్లి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

– కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్ర కళాకారుల హక్కుల సాధనకై ఈనెల 27న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కళాకారులందరూ జయప్రదం చేయాలని కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి తెలిపారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కళాకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో–ఆర్డినేటర్ బొడ్డు రాములు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బొజ్జ కనకయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ తదితరులున్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో దీపోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
పోలి పాడ్యమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన వేణుగోపాలస్వామి ఆలయంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పట్టణ సుహాసినిలచే దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్, పట్టణ సుహాసినిలు పాల్గొన్నారు.

## మత్స్యకార కార్మికులకు చెరువు కేటాయించాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 21:**
గంగపుత్ర, బెస్త మత్స్యకార కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే చెరువు కేటాయించాలని మత్స్య కార్మికులు కోరారు. శుక్రవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో మత్స్య కార్మికులు మత్స్యకార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో చేపల చెరువు నిర్మించాలని వారు కోరారు. మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం సొసైటీ నిర్మాణం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల మల్లేష్, కాళ్ల లింగయ్య, ధర్మాజీ చంద్రయ్య, మేడి నరసయ్య, కూనరపు సంతోష్, మహిళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో నాణ్యత బొగ్గు సరఫరాలో రెండవ బహుమతి సాధించిన ఆర్జి2 ఏరియా

– సిఎండి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జయం బండి వెంకటయ్య
– ఓసిపి శ్రీ పిఓ ఉదయ్ హారిజన్ క్వాలిటీ మేనేజర్ సుభాష్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 21:**
సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని, బొగ్గు రక్షణతోపాటు నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణితో పాటు ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో తాము నిర్వహించిన సమావేశాల్లో వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ముఖ్యంగా నాణ్యత పెంపుదలతోపాటు బొగ్గు ధరలు, పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగరేణి విజయం వినియోగదారుల విజయం అని పేర్కొన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణివ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న మాట్లాడుతూ సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బొగ్గు వినియోగదారుల సంస్థలు ఎన్టీపీసీ, తెలంగాణ జెన్కో, ఏపీ జెన్కో, కర్ణాటక పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ నాణ్యత పెంపుదలకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం–2, మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీఎండీ ఎన్.బలరామ్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు, జనరల్ మేనేజర్ క్వాలిటీ కార్పొరేట్ కె.వెంకటరమణ, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏరియాల జీఎంలు, రీజినల్ క్వాలిటీ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కలాంశెట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బరిలో చిన్నం గారి సుధాకర్ రెడ్డి...???

– ఓసి రిజర్వేషన్లతో సర్పంచ్ బరిలో తాను ఉంటానని తెలిపిన
–చిన్నం గారి సుధాకర్ రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తిమాసాయిపేట ప్రతినిధి నవంబర్ 21**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కలాంశెట్టిపల్లి గ్రామానికి చెందిన చిన్నంగారి సుధాకర్ రెడ్డి తాను సర్పంచ్ బరిలో ఉంటానని తెలియజేశారు ఆయన చరవాణి ద్వారా తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తో మాట్లాడుతూ ఆయనకు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్నదని తాను సర్పంచ్ అభ్యర్థిగా నిలబడతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు గత 40 సంవత్సరాల నుండి బీసీ రిజర్వేషన్లు కలాంశెట్టిపల్లికి సర్పంచ్ అభ్యర్థిగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఐ మూడవసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని అదే తరుణంలో రిజర్వేషన్ల పర్వం మారినటువంటి సందర్భంలో కలాం శెట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఓసీ జనరల్ రావడంతో తాను సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలియజేశారు ఆయనకి ఒక్కసారి సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే శెట్టిపల్లి కలాని గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే దిశలోనే కృషి చేస్తానని ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడుస్తున్నటువంటి తరుణంలో ఎట్టకేలకు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారని ఉద్దేశంతోనే తన గ్రామంలో ఏదో ఒక తన వంతు గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా నిలబడితే తనను గెలిపించుకొని గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల సహకారంతో తాను గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తానని తెలియజేశారు నేడు గ్రామంలో సర్పంచ్ లేకుండా గ్రామ కార్యదర్శులు రెండు సంవత్సరాలు పరిపాలన చేశారని గ్రామ కార్యదర్శుల సహకారంతో కూడా తాను గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలోనే ప్రయాణిస్తానని ఆయన తెలియజేశారు కలాంశెట్టిపల్లి గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకుంటే గ్రామ రూపురేఖలని మార్చే ప్రయత్నంలోనే తాను ఎల్లవేళలా ప్రయత్నిస్తానని ఆయన తెలియజేశారు



# ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వరి సాగు పై ఫీల్డ్ మేళా

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 21**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో గ్రామ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం వారి నేతృత్వంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా ఈరోజు ఇల్లందకుంట మండలం లో ని శ్రీరాముల పల్లి వాగోడు రామన్న పల్లె గ్రామల లో ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ ,మాట్లడుతూ వివిధ పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరిస్తూ,






ఇదివరకు ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను మిగతా రైతులకు తెలియజేస్తూ ప్రకృతిలో సహజసిద్ధంగా దొరికే వనరులచే కషాయాలు తయారు చేసుకోవాలని లేనియెడల స్థానికంగా గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి బి ఆర్ సి ( బయో రీసెర్చ్ సెంటర్ ) ల వద్ద కషాయాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు సూచించారు అదేవిధంగా రానున్న రోజుల్లో అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని భూమిని అదేవిధంగా రైతన్నల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా రైతు పెద్దలు అందరూ ముందుకు రావాలని సూచించారు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసినటువంటి గుత్తికొండ రవి కుమార్ వరి క్షేత్రంను రైతుల అందరితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ బి ఆర్ సి( బయో రీసెర్చ్ సెంటర్ ) ఇంచార్జ్ మురళీధర్ 80 మంది రైతు పెద్దలు మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ ఫెసిలిటర్స్ బండి మమత, బొమ్మిదేని అజయ్ మునిగాల కిరణ్ తాళ్లవిద్య ఎడ్ల రమేష్ తాటి కంటి శ్రీనివాస్, రాము శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించండి..

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 21**
కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సమగ్రంగా చర్చించారు.


హుజురాబాద్ నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి తగిన బడ్జెట్ వెంటనే కేటాయించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా ఇల్లందకుంట మండలం లో పుర్తిగా ధ్వసం ఇన రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు మరియు నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు రాచపల్లి బ్రిడ్జ్ కూడా పూర్తి స్థాయి లో కుంగిపోయింది అని వెంటనే వీటికి నిధులు మంజూరు చెయ్యాలని కోరారు ఇతర ప్రధాన రహదారులు, కాల్వల ప్రాజెక్ట్ నిర్మాణం, శాశ్వత మౌలిక వసతులు హుజురాబాద్ స్కూల్ గ్రౌండ్ వంటి పలు కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, వీటి గురించి గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా వివరంగా చెప్పినట్లు గుర్తుచేశారు.

హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం కనీసం వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి, అనుమతులు పొందిన పనులు సహా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే అభ్యర్థనలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్వీకరించి, వెంటనే రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు మరియు నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు రాచపల్లి బ్రిడ్జ్ కి నిధులు మంజూరు చేస్తాం అని హుజురాబాద్ అభివృద్ధికి అవసరమైన నిధులు సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు.

## అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో కన్య స్వాములు బుర్ర ప్రవీణ్, పుర్ర నవీన్ స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కనుల పండువగా నిర్వహించారు. ఈ మహా పడిపూజలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు వేదఘోషాలతో, సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్ద్రాన్ని పెంపొందిస్తాయన్నారు.
అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, ఆర్. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నర్సన్న, పుర్ర నారాయణ యాదవ్, పుర్ర మహిపాల్ యాదవ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గత 40శుక్రవారాలుగా కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ.

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 21**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 40 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం. తేది:21-11-2025 శుక్రవారం రోజున చిదురాల హరీస్ కృష్ణ - మౌనిక ఏ (హేమశ్రీ) దంపతుల పెళ్లి రోజు పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు వారికుమారులు రికేష్,నికేష్ లు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్%డ%అమ్మ ఫౌండేషన్



మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని,



వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు, గోనెల అఖిల్,ఆలయ పూజారి ముక్తవరం శ్రీధరాచార్యులు,ముద్దసాని కుమారస్వామి, గోనెల మొండయ్య, గోనెల సాయిచరణ్, నిమ్మల సదయ్య,రాయణవేణి చంద్రయ్య, కర్రె వెంకట నర్సయ్య, (డీలర్), కర్రె లచ్చయ్య,కర్రె రాజు, దూలం కనుకయ్య, రాయణవేణి రాజు,కొలిపాక కనుకయ్య, మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో నేచర్ వాక్

**ఏటూరు నాగారం-తెలుగు వెలుగు:**

ప్రకృతి సంరక్షణ పట్ల అవగాహన పెంచడంలో భాగంగా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఒల్స్) ఆధ్వర్యంలో యోగా సాధకులకు మరియు పర్యావరణ ఔత్సాహికులకు ప్రత్యేకమైన అటవీ సందర్శన మరియు విజ్ఞాన యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఈ యాత్ర ఏటూరునాగారం వన్యప్రాణి అభయారణ్యం ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా మరియు ఆధ్యాత్మిక సాధనలో ఉన్న సుమారు 30 మంది పాల్గొన్నారు.

అడవిలోని స్వచ్ఛమైన వాతావరణంలో, గైడ్ల పర్యవేక్షణలో యోగా సాధకులు ప్రత్యేకంగా ధ్యానం మరియు ప్రాణాయామం చేశారు. ఇది వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి దోహదపడింది. అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి, అటవీ సంరక్షణ నియమాలు, మరియు ప్లాస్టిక్ రహిత పర్యావరణం యొక్క ప్రాధాన్యత గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ



సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ, "యోగా సాధన అంతర్గత ఆరోగ్యాన్ని ఇస్తే, ప్రకృతితో మమేకం కావడం మనకు బయటి ప్రపంచం గురించి జ్ఞానాన్ని అందిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాం.మనిషి, ప్రకృతి మధ్య ఉన్న అనుబంధాన్ని బలోపేతం చేయడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. యోగా సాధన ద్వారా అంతర్గత శాంతిని పొందిన సాధకులు, అడవి పర్యటన ద్వారా బాహ్య ప్రపంచంలోని ప్రశాంతతను, జీవవైవిధ్యాన్ని దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పించడం జరిగింది." అని




తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుల కోసం వివిధ రకాల సీతాకోకచిలుకలను పక్షులను ఔషధ మొక్కలను వివిధ రకాల జంతువుల గురించి ప్రత్యేకమైనటువంటి అవగాహన తరగతులు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్లైఫ్ సొసైటీ వ్యవస్థాప కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ జాయింట్ సెక్రటరీ సెక్రటరీ రవిబాబు బయాలజిస్ట్ నరేష్ , సెక్షన్ ఆఫీసర్ ఆదినారాయణ బీట్ ఆఫీసర్ రాజు బేస్ క్యాంపు మరియు ఇతర సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో రక్షణ, కుటుంబానికి భరోసా - హెూంగార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ఆర్థిక భద్రత కోసం భీమా -సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

హెూంగార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ఆర్థిక భద్రత కొరకు అదనపు డిజి-హెూంగార్డ్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హెచ్.డి.ఎఫ్.సి, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో హెూంగార్డ్ సిబ్బందికి ప్రమాద, ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిజేశారు. ఈ కార్యక్రమలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ తమ బ్యాంక్ లలో హెూంగార్డ్ శాలరీ అకౌంట్ కలిగి ఉండి, అకౌంట్ హెూల్డోర్స్ ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు 40 లక్షల రూపాయల భీమా లభిస్తుందన్నారు. బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లో సంవత్సరానికి హెూమ్ గార్డ్స్ 11,650 రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే, కుటుంబంలోని నలుగురు (భార్య/భర్త తో పాటు ఇద్దరు పిల్లలకు)



సభ్యులకు భీమా వర్తిస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే నలుగురు సభ్యులకు కలిసి సంవత్సరానికి 33 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా, చికిత్సకు ముందు 3 నెలలు చికిత్స అనంతరం 6 నెలల వరకు చెల్లించిన మెడికల్ బిల్లులు తిరిగి చెల్లించెల భీమా సదుపాయం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అరితోష్ పంకజ్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హెూంగార్డ్స్ కీలక పాత్ర పోషిస్తారని, వారి ఆరోగ్యం, ఆర్థిక భద్రత మా భాద్యత అన్నారు. ఆరోగ్య భీమా మీకు, మీ కుటుంబానికి రక్షణగా ఉంటుందని, చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ఆరోగ్య భీమా తీసుకొని ధీమాగా ఉండాలని ఎస్పీ అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ బ్యాంక్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పించే సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని ఎవరి ప్రోద్బలం లేకుండా స్వచ్ఛందంగా భీమా చేసుకోవాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని మద్యం, ఆన్లైన్ గేమ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, ఆర్ఐ లు డానియెల్, రాజశేఖర్ రెడ్డి, హెచ్.డి.ఎఫ్.సి, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్స్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ రిజినల్ మేనేజర్ హెూంగార్డ్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మానేర్ డ్యాంలో చేప పిల్లలు వదిలిన రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 21**

మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు 2 కోట్ల 18 లక్షల విలువ గల 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలు మంజూరు కాగా 30 లక్షల చేప పిల్లలు మానేర్ డ్యాం లో వేయడం జరుగుతుంది. అందులో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు.



నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సుడా చైర్మెన్ నరేందర్ రెడ్డితో కలసి రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ కేక్ కట్ చేయడం జరిగింది.ఇటీవల ప్రమాదవ శాస్తు మరణించిన ముద్రబోయిన రాజు వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల బీమా చెక్కును కలెక్టర్ పమేలా సత్పతి , సూడా చైర్మెన్ నరేందర్ రెడ్డి, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ కరీంనగర్ జిల్లా మెంబర్ పడాల రాహుల్ గార్ల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మరియు పిట్టల రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ చెకుముకి మండల స్థాయి పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 21:**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు -2025లో భాగంగా రామగుండం ఉమ్మడి మండల స్థాయి పోటీలు శుక్రవారం ఎన్టీపీసీ టీటీఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలను చెకుముకి ఉమ్మడి రామగుండం కన్వీనర్ గద్దె శ్రీనివాస్ తెలిపారు. రామగుండం మండలం నుంచి ప్రభుత్వ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామగుండం విద్యార్థులు ఫిరోజ్ బేగం, శివసాయి, సయ్యద్ హసీఫ్, ప్రైవేట్ విభాగం నుంచి సేక్రెట్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధాన్య, భార్గవరాజ్, కార్తికేయ రెసిడెన్షియల్ విభాగం నుంచి సోషల్ వెల్ఫేర్ రామగుండం విద్యార్థులు అను, శ్రావ్యశ్రీ, అశ్విత ఎంపికైనట్లు వివరించారు. అలాగే అంతర్గాం మండలం నుంచి ప్రభుత్వ విభాగంలో మోడల్ స్కూల్ లింగాపూర్ విద్యార్థులు జస్వంత్, అద్వైత్, ఆలియా రెసిడెన్షియల్ విభాగం నుంచి కేజీబీవీ అంతర్గాం విద్యార్థులు అక్షర, సౌమ్య, అక్షరలు.. అలాగే పాలకుర్తి మండలం నుంచి ప్రభుత్వ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల విద్యార్థులు సాయి, వర్షిత, సాయి వింషిత, ప్రైవేటు విభాగంలో యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు నందిని, హర్షిని, మహాలక్ష్మి రెసిడెన్షియల్ విభాగంలో కేజీబీవీ పాలకుర్తి విద్యార్థులు అక్షయ, ప్రవీణ, హరిణి ఎన్నికైనట్లు తెలిపారు. ఈనెల 28న జరిగే జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు జింక మల్లేశం, తానం విమల, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ , సంగీత, ఉపాధ్యాయులు అంజని కుమార్, శ్రీధర్, పబ్బ శ్రీధర్, శోభారాణి, నాగరత్నం, భాస్కర్ రెడ్డి, అరుణ, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రి 42 గుడుల కూల్చివేత..

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 21:**



రాత్రికి రాత్రే నలభై రెండు పోచమ్మ గుడులను కూల్చడం అవివేకమని మక్కాన్ సింగ్ ఠాకూర్ పై భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండంలో ఇష్టం ఉన్నట్లు కూలగొట్టడం తప్ప, వేరే అభివృద్ధి ఏం జరగలేదు అన్నారు. రామగుండం ఎమ్మెల్యే అరాచకాలను చట్టం ముందు ఉంచుతామని, తమాషాలు చేస్తే ఈ ప్రాంత ప్రజలు తోలు తీస్తారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరించడం, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం పద్ధతి మార్చుకోవాలన్నారు. ఇకముందు అరాచక పనులు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. డబ్బులు దండుకోవడం, స్కాములు చేయడం, ఇండ్లను కూల్చడం, గుడిలను కూల్చడం పరిపాలన కాదన్నారు. ప్రజలకు ఉపయోగ పనులు చేయాలన్నారు. అక్రమాలు చేసి తప్పించుకోలేరన్నారు. రానున్న రోజుల్లో మీరు, మీ అనుచరులు, మిమ్ములను, మీకు సహకరిస్తున్న పోలీసులు ఎవరు తప్పించుకోలేరన్నారు. అన్యాయాలు చేసినవారు ఈ పొక్కులు దాక్కున్న చట్టం ముందు దోషులుగా నిలబడతారన్నారు. రామగుండం నియోజకవర్గంలో మూడు లక్షల మంది ఉన్నారని, వారికి ఉపయోగ పనులు చేయాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్, మెరుగు చంద్రమొగిలి, కృష్ణ స్వామి, పొలాడి శ్రీనివాస్ రావు, అనుముల కళావతి, పరుశ స్వాతి,మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, బూరుగు వంశీక్రిష్ణ, బోట్ల పోషం, రొడ్డ సంపత్, నడిపల్లి సాయి, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్, పోయిల రవి, అంగోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై క్షుద్ర పూజల కలకలం

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని,నవంబర్ 21:**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని నుండి పెద్దపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై కూచిరాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం రోజు ఉదయం క్షుద్రపూజల ఘటన ఆ వైపు వెళ్లుతున్న వాహనదారులకు స్థానిక ప్రజలను కలకలం రేపాయి.రోడ్డు మీద గుమ్మడి



కాయలు,నిమ్మకాయలు,కుంకుమ,క్షుద్ర పూజల సామాగ్రి దర్శనమిచ్చాయి. దీంతో ఒక్కసారిగా స్థానిక గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.గురువారం నాడు అమావాస్య కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు కూచిరాజ్‌పల్లి లక్కేపూర్ ఎక్స్ రోడ్డు వద్ద అర్ధరాత్రి సమయంలో ఇలాంటి పనికి ఒడిగట్టి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు.ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో ఇలాంటి మూడ నమ్మకాలను పాటించడాన్ని ఆశ్చర్యంతో పాటు భయాందోళనకు గురి చేసుకున్నాయి..

# ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



## - గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచనల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా చలికాలం దృష్ట్యా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, సిరిగిరి రామచంద్రం, మారం కుమార్, కందుల క్రాంతి కుమార్, జోగిని శంకర్, వాసాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చౌటకూర్ లో కో కో టోర్నమెంట్



## - అరటి పండ్లు పాలు పంపిణీ తాలూకా లక్ష్మణ్

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**

అందోలు నియోజకవర్గంలోని చౌటకూర్ గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర కొక్కో క్యాంపు పది రోజులపాటు జరుగనుంది. ఈ క్యాంపుకు వచ్చిన బాలుర కు క్యాంపు ముగిసే వరకు ఆరటి పండ్లు మరియు పాల పంపిణీ డొనేట్ చేస్తానని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తాలూకా లక్ష్మణ్ హామీ ఇచ్చారు. ఈ క్యాంపుకు వచ్చిన కోకో టీం యువకులు చౌటాకూర్ లో తాలుకా లక్ష్మణ్ కి శాలువతో సన్మానించి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఈ టి లు తరుణ్ రాజ్, బిందు, కాశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలి

» దిశా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
» మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 21**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ముందుగా, ఇటివల డిల్లీ లో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి– 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు కేంద్ర మంత్రి సి. ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన విషయమై దిశ వేదికగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లు శాలువలు కప్పి అభినందించారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత జూన్ మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఎంపీ సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల , జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ (%వ% – నామ్), ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి), శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించే నిధులతో కొనసాగుతున్న పనులపై క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రప్రభుత్వం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి సమీక్షించి కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నాయి.. అవి ప్రజలకు గ్రౌండింగ్ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించు కునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు, గిరిజన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ హాస్టల్స్‌లో వేడి నీటి కోసం గీజర్లు లేని హాస్టల్స్ జాబితాను పంపితే, త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వద్ద ఖాళీగా ఉన్న భూములను కూరగాయల సాగుకు లీజు మీద ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా పండించిన కూరగాయలను ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు సరఫరా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింతమంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 275వ ఆర్టికల్ కింద గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, వరంగల్ జిల్లా పరిపాలన షెడ్యూల్డ్ ట్రైబ్ సంక్షేమానికి మంచి ప్రణాళికలు రూపొందించి నందున, వాటిని కేంద్రానికి పంపించి ప్రత్యేక బడ్జెట్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మహిళా %–% శిశు సంక్షేమ శాఖకు కూడా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఎంజిఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పరిచి, సామాజిక సేవ దృక్పథం ఉన్న వ్యక్తులను కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసి అందరికీ అందుబాటులోకి వైద్య సేవలు ఉండేలా షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అంధించాలని ఎంజీఎం సూపర్డెంట్ ఆదేశించారు తెలంగాణలోనే కాదు, పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ నుండి కూడా పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చికిత్స పొందుతున్నందున వైద్యసేవలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చర్చించే దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యాశాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. నరేంద్ర నగర్ స్కూల్లోని రూఫ్ గార్డెన్ ని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలు, రైతులు, ఆరోగ్యం, విద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ..

జిల్లాలో అక్షయ పాత్ర సేవలు విద్యార్థులకు ఆరోగ్యవతమైన బోజనాన్ని అందిస్తున్నదని, ఆ సేవలు వరంగల్ అర్బన్ మునిసిపాయిటీ లోనే కాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43 డివిజన్లలో అక్షయపాత్ర సేవలను విస్తరించాలని కోరారు. పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్ లో పట్టు ఉండాలని, అందుకు గాను జిల్లాలో స్పోర్ట్ స్పాషల్ అధికారిని నియమించి మండలాల వారిగా మోనిటరింగ్ ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు ప్రతి మండలంలో క్రీడా సామగ్రి పంపిణీ మరియు పర్యవేక్షణ కోసం స్పోర్ట్స్ ఆఫీసర్లను నియమించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాల సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని,దానికి తగినట్లు గా ప్రభుత్వ పాటశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు హాస్టల్ విధ్యార్థులకు కిశోర రక్ష హెల్త్ కార్డు జారీలో మంచి ప్రయోజనాలు చేకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ఈ కిశోర రక్షా హెల్త్ కార్డులు మిగతా స్కూల్స్ కి జారీ చేయాలని వారు పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ తో పాటు సిఎస్ఆర్ నిధులను కూడా సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. బస్తి దవాఖాన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అలలకు ఎదురిదే మత్స్యకారుల జీవితమే ఒక సాహసం

» ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**
సముద్రమే వారి జీవనమని, అలలకు ఎదురిదే మత్స్యకారుల జీవితమే ఒక సాహసమైన జీవన చిత్రమని ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా.., శుక్రవారం మచిలీబజార్‌లోని కమ్యూనిటీ హాల్ వద్ద జెండాను ఎగరవేసి, మత్స్యకారుల సన్మానించారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.. యుగాలుగా చేపలు పడుతూ జీవనోపాధిని కొనసాగిస్తున్న మత్స్యకారుల వృత్తి ప్రాచీణమైనది అన్నారు. కాలక్రమేణా చేపలుపట్టే వారి జీవనోపాధి ఆపదలో పడుతోందని అన్నారు. ప్రభుత్వాలు, చెరువులను, సరస్సులను కాపాడి మత్స్యకారుల ఉపాధి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

మత్స్యకారుల వృత్తిని ప్రోత్సహించిన ప్రభుత్వాల్లో



తెలుగుదేశం పార్టీ ప్రథమ స్థానంలో ఉంటుందని, నాడు టీడీపీ ప్రభుత్వం మత్సకారులకు వలలు, బుట్టలు, సైకిల్స్ ఇచ్చారని గుర్తు చేశారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ముదిరాజ్‌లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, మరీ ముఖ్యంగా ఉచిత చేప పిల్లల పంపిణీ, టీవీఎస్ ఎక్స్ఎల్ ద్విచక్రవాహనాలు, ఆటో ట్రాలీలు, చేపల క్యాంటీన్లు, మత్స్యకార సొసైటీలకు నిధులు,

మత్స్యకారులు ప్రమాదవ శాత్తు మరణిస్తే... రూ.6 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ముదిరాజ్‌ల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రివర్యులు, ఎంపీ ఈటల రాజేందర్



కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మత్సకారులకు అందిస్తున్న ప్రోత్సహకాలను మరింతగా పెంచాలని కోరారు.ఈ సందర్భంగా చేపలు పడుతూ... 40, 50 ఏండ్లుగా జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులను మచిలీబజార్, గుడిబండల్ మత్సకారుల సొసైటీ సభ్యులను సన్మానించారు. కాగా రావుల వీరస్వామి, పంది సమ్మయ్య, విప్ప చుక్కయ్య, పులి వినోద్, రావుల సారంగపాణి, ఇప్ప ప్రభాకర్, చిల్ల రవీందర్ తదితర మత్స్యకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట మహేందర్, పులి మధు, బయ్య శోభన్, సందీప్, రవీందర్, కొండ అశోక్, కుమారస్వామి, భరత్, బుచ్చి రాజు, అజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్, కృష్ణ, లవన్, హరికృష్ణ, దింపు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

- సమగ్ర భూ సర్వే అంశాలపై అధికారులతో సమీక్ష
- శాసనసభపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు

**తెలుగు వెలుగు విశాఖపట్నం,నవంబర్21**
విశాఖపట్నంలో భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, రాష్ట్ర శాసనసభపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు సూచించారు. శుక్రవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో సమగ్ర భూ సర్వే అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు రఘురామ కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగ కమిషనర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. విశాఖపట్నంలో భూముల రీసర్వేలో ప్రజల నుంచి వస్తున్న ఇబ్బందులపై చర్చించినట్లు తెలిపారు. రీసర్వేలో తమ కమిటీకి స్థానికుల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయని.. వీటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలో తమ కమిటీ కొన్ని సూచనలు చేసిందని తెలిపారు. భూ సమస్యలను రీసర్వే ద్వారా పరిష్కరించడానికి ఒక సంవత్సరం గడువు పెంచమని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. ప్రజలు గందరగోళానికి గురికాకుండా పారదర్శకమైన రీతిలో రీ–సర్వే జరగాలని రఘురామ రాజు ఆదేశించారు. భూముల రీసర్వేను 6,688 గ్రామాల్లో పూర్తి చేశామని ఏపీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ తెలిపారు. రీసర్వేలో 7 లక్షల ఫిర్యాదులు వచ్చాయని.. 3 లక్షల కేసులు పరిష్కరించలేనివిగా ఉన్నాయని వివరించారు. ఇప్పటికే ప్రజల నుంచి వచ్చిన రెండు లక్షల ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పుకొచ్చారు. 7200 గ్రామాల్లో రీసర్వే చేయాల్సి ఉందని కూర్మనాథ్ పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 21**
అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు...పరకాల పట్టణం, పరకాల & నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80 విలువగల కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులు, 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500



విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# నేడు ఓయూలో జాబ్‌మేళా

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్21**
ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

- పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు
- హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

**తెలుగు వెలుగు అమరావతి,నవంబర్21**
మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై

ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం మూసివేసింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్భంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

# మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

**తెలుగు వెలుగు ఏలూరు,నవంబర్21 :**
ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

» హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సమాచార అధికారులతో సమీక్ష
» రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం, అప్పీళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు తమ తమ శాఖల పరిధిలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన వాటి సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, ఇంకా పరిష్కరించాల్సిన వాటి గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ కు వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార కమిషన్ ప్రజలలో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమాచారం కావాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. చట్టం ప్రకారం సమాచారం కోరిన దరఖాస్తుదారుకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి ఆర్ ఓ గణేష్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలలో జవాబుదారితనం, పారదర్శకతను అమలు చేసే పవిత్ర బాధ్యత సమాచార హక్కు చట్టానికి ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు కావడం ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజలకు సద్వినియోగం అవుతాయని అన్నారు. ఈ క్రమంలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రకారం రాష్ట్రంలోని జిల్లాలను వర్గీకరించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారానికి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మే 2024 నుండి ఇప్పటివరకు సుమారుగా 5 వేల దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. సమాచారం ఆలస్యం చేయడం అంటే న్యాయం జరగకపోవడమేనని అన్నారు. సమాచార కమిషనర్ల బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలోని 17 జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించినట్లు చెప్పారు. 13 ప్రభుత్వ శాఖలకు సంబంధించి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించామన్నారు. హనుమకొండ జిల్లాలో 340 సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 46 దరఖాస్తులను ఇప్పటికిప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగతా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి నాటికి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సమాచార కమిషన్ 17 జిల్లాల్లో పర్యటించిందని, ఆ జిల్లాలలో సమాచార దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించామని అన్నారు. మిగతా జిల్లాల్లోనూ సాధ్యమైనంత తొందరగా దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు చెప్పారు.

అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్ విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి పాల్గొనగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ రాథోడ్ రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డిని కలిసిన వరంగల్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, జిల్లా నాయకులు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 21**

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని, జిల్లా కేంద్రంలోని హరిత హొటల్ లో వరంగల్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి, సయ్యద్ బాషా మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్,గైనకాలజిస్ట్,నెఫ్రాలజిస్ట్,ఫిజిషియన్,న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల



సూచనల మేరకు అవసరమైన వారికి బి ఎండి టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ),లిపిడ్ (ప్రొఫైల్), ఈసీజీ (ఎలక్ట్రోకార్డియోగ్రామ్), 2డి ఈకో, ఎల్ ఎఫ్ టి టెస్ట్ (లివర్ ఫంక్షన్ టెస్ట్), జి ఆర్ బి ఎస్ (రాండమ్ బ్లడ్ షుగర్), సి బి పి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్)లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు




సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికవర్ యాజమాన్యం తో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య,ఆర్. ఐ లు, ,మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం.. మహాదానం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**

అన్నదానం మహాదానమని ఇసామియాబజార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అన్నారు. అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని ఆయన పేర్కొన్నారు. స్థానిక నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద ప్రజల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, విక్రమ్, రవికుమార్, భ్రమరాంబ, నగిత, సుబాషిణి తదితరులు పాల్గొన్నారు.

## మారథాన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**

గొప్ప చరిత్ర కలిగిన మహా నగరమైన వరంగల్ తొలిసారి మారథాన్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 23న జరగనున్న ఆఫ్ మారథాన్ కి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ,జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని శుక్రవారం హరిత కాకతీయ హొటల్ లో జరిగిన మీడియా సమావేశంలో విష్ణు రెడ్డి ,మారథాన్ సభ్యులు తెలిపారు. రెండో అతిపెద్ద నగరంగా పేరొందిన వరంగల్ మహా నగరంలో ఈ నెల 23 వ తేదీన కాళోజీ కళాక్షేత్రం నుంచి నిర్వహించే హాఫ్ మారథాన్ విజయవంతం చేయాలని శుక్రవారం హనుమకొండ హరిత కాకతీయ నిర్వహించిన మీడియా సమావేశంలో విష్ణు వర్ధన్ రెడ్డి, మారథాన్ సభ్యులు మాట్లాడారు. క్రెడాయ్ వరంగల్ వారి సౌజన్యంతో తెలంగాణ రన్నర్స్,వరంగల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హాఫ్ మారథాన్ కార్యక్రమం గతంలో ఎప్పుడు జరగలేదని చరిత్రగా విశిష్ట వారసత్వ సంపద కలిగిన మహా నగరంలో ఈ మారథాన్ ద్వారా మరింత ప్రాచుర్యం పొందవచ్చని అన్నారు. మొత్తం మూడు విభాగాలుగా మారథాన్ నిర్వహిస్తున్నామని ఒకటి 5 కిలోమీటర్లు , రెండు 10కిలోమీటర్లు మూడు 21.100 కిలోమీటర్లుగా విభజించి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులుగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.

ఈ మారథాన్ లో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్, మునిసిపల్ కమిషనర్, ఎన్పీడీసీఎల్ చైర్మన్ ఇతర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో కామారెడ్డి,సిద్దిపేట,కరీంనగర జిల్లాలలో నిర్వహించిన క్రమంలో మన నగరంలో మొదటిసారి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతియేటా నిర్వహించాలని నిర్ణయించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ మారథాన్ కు వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.మారథాన్ లో పాల్గొనే వారికి చీప్ ఏర్పాటు చేసిన దాని ద్వారా వారి రన్ టైమ్ గుర్తించడం జరుగుతుందన్నారు.మంచి వాతారణంలో ఈ మారథాన్ నిర్వహించేలా అన్నివిధాలా సౌకర్యాలు ఏర్పాటు చేశామని వెల్లండించారు.మారథాన్ నిర్వహణలో ఇప్పటికే జిల్లా అధికార యంత్రంగా మొత్తం సహకరిస్తున్నారని వెల్లండించారు. ఇప్పటి వరకు 2600 మంది సభ్యులు ఈ మారథాన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.కాళోజీ కళాక్షేత్రం నుంచి ఫారెస్ట్ ఆఫీస్,ఫాతిమా జంక్షన్,వడ్డేపల్లి,కాకతీయ యూనివర్సిటీ మీదుగా మళ్లీ కాళోజీ వరకు ఉంటుందని తెలిపారు.మారథాన్ లో పాల్గొని వారికి ప్రతి చోట ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు,వైద్య సదుపాయాలు,మొబైల్ టాయిలెట్స్, ఎవ్ఎస్ఎస్, ఎన్ సీసీ వాలెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ మారథాన్ ద్వారా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే రన్నర్స్ వలన మన నగర కీర్తి మరింత బలోపేతం అవుతుందని,ఉదయం 5 గంటలకు 21.10 కిలోమీటర్ల రన్,6 గంటలకు 10 కిలోమీటర్ల రన్ ,7 గంటలకు 5 కిలోమీటర్ల రన్ ప్రారంభం అయ్యి జరిగిన 9 గంటల వరకు ముగుస్తున్నదని,తదనంతరం కాళోజీ కళాక్షేత్రం పక్కన ఉన్న హయగ్రీవాచారి మైదానంలో బహుమతుల ప్రదానం,ముఖ్య అతిథులుగా ప్రసంగాలు ఉంటాయని వేల్లందించారు.

మారథాన్ నిర్వహణకు చాలా వరకు స్వచ్ఛందంగానే ముందుగు వచ్చి భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

మీడియా సమావేశ అనంతరం మారథాన్ పోస్టర్,,టీ షర్ట్ ఆవిష్కరించారు.ఈ మీడియా సమావేశంలో మారథాన్ రన్నర్స్ జగన్ మోహన్ రెడ్డి,డాక్టర్ సుధాకర్,ఉదయ్ రెడ్డి,రవి,చరణ్,సరస్వతి,తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ



» జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆర్మీ అధికారులు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 21**

హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పది రోజులపాటు నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. డిడిజి( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో పది రోజులపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలకు అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు కాగా హనుమకొండ జేఎన్ఎస్ లో రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్, మెడికల్ టెస్టులను నిర్వహించారు. ఆర్మీ అధికారులు చేపట్టిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల జేఎన్ఎస్ లో వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటు నందించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కల్నల్ సునీల్ యాదవ్, మేజర్ ప్రకాష్ చంద్ర రాయ్ ప్రకాష్, ఇతర అధికారులు కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఆర్మీ అధికారులు జ్ఞాపికను అందజేశారు.

## వరంగల్ జిల్లా దిశా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 21**

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొనసాగుతున్న వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార మరియు మానిటరింగ్ కమిటీ) సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..

జిల్లాలో అక్షయ పాత్ర సేవలు విధ్యార్థులకు ఆరోగ్యవతమైన బోజనాన్ని అందిస్తున్నదని, ఆ సేవలు వరంగల్ అర్బన్ మునిసిపాయిటీ లోనే కాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43 డివిజన్లలో అక్షయపాత్ర సేవలను విస్తరించాలని కోరారు. పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్ లో పట్టు ఉండాలని , అందుకు గాను జిల్లాలో స్పోర్ట్ స్పాషల్ అధికారిని నియమించి మండలాల వారిగా మోనిటరింగ్




ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు ప్రతి మండలంలో క్రీడా సామగ్రి పంపిణీ మరియు పర్యవేక్షణ కోసం స్పోర్ట్స్ ఆఫీసర్లను నియమించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాల సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని,దానికి తగినట్లు గా ప్రభుత్వ పాటశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు హాస్టల్ విధ్యార్థులకు కిశోర



రక్ష హెల్త్ కార్డు జారీలో మంచి ప్రయోజనాలు చేకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ఈ కిశోర రక్షా హెల్త్ కార్డులు మిగతా స్కూల్స్ కి జారీ చేయాలని వారు పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ తో పాటు సిఎస్ఆర్ నిధులను కూడా సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. బస్తి దవాఖాన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి.ఆర్.ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ రామిరెడ్డి, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వి పచ్చి అబద్ధాలు: ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవంబర్ 21 తెలుగు వెలుగు**

పారిశ్రామిక భూముల కన్వర్షన్ కోసం ఇంపాక్ట్ ఫీజు వసూలు చేయాలని నిర్ణయిస్తే దానిని 5-6 లక్షల కుంభకోణంగా చిత్రీకరిస్తూ కేటీఆర్ దుష్ప్రచారం సాగిస్తున్నారని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండిపడ్డారు. ప్రభుత్వం పరిశ్రమలకు లీజుకిచ్చిన భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తూ 'ఫ్రీహోల్డ్' రైట్స్ పేరిట 2023 ఆగస్టులో మూడు జిఓలు ఇచ్చింది వారి ప్రభుత్వ హయాంలో కాదా అని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఆరోపణలను ఆధారాలతో తిప్పికొట్టార ని అన్నారు

కేటీఆర్ చెబుతున్న 9,292 ఎకరాల భూమిలో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసి కేటాయించినది 4740 ఎకరాలే. మిగిలిన భూమి రోడ్లు, డ్రెయినేజి లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించడం జరిగింది.

ఈ కేటాయింపులు ఒక్కరోజులో చేసినవి కాదు. పరిశ్రమల అభివృద్ధి కోసం దశాబ్దాల కాలంగా ఇస్తూ వచ్చినవ ని ఆజమాబాద్, కూకట్ పల్లి, హాఫీజ్ పేటల్లోని పరిశ్రమల భూములను ఫ్రీ హోల్డ్ పేరిట యాజమాన్య హక్కులు కల్పించినది బిఆరెస్ ప్రభుత్వమే. కూకట్ పల్లి, ఆజమాబాద్, హాఫీజ్ పేట భూములకు సంబంధించి ఇండస్ట్రీస్, కామర్స్ డిపార్టుమెంట్, జిఓ ఎంస్ 19, 20, 21 లను 2023 ఆగస్టు 29 న జారీ చేసిందని

ఇప్పుడు ఆ భూములకు కన్వర్షన్ అవకాశం కల్పిస్తున్నాం. 30, 50 శాతం స్లాబులతో ఇంపాక్టు ఫీజు నిర్ణయిస్తూ ఈనెల 17 న జరిగిన కేబినెట్ లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

2023లో ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఫ్రీహోల్డ్ (%ఫీీవవ ఫ్షశీశ్రీస%) హక్కులు కల్పించారు. అప్పుడు ఎన్ని లక్షల కోట్లు వసూలు చేసుకున్నారో చెప్పాలి. ఆ జిఓల విషయం దాచిపెట్టి ప్రభుత్వంపై నిరాధార నిందలు వేస్తున్నారని తెలిపారు




జూబ్లీహిల్స్ ఎన్నికల ఓటమితో కేటీఆర్ కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. వారి పార్టీ ప్రసార సాధనాలు ఎన్నికలో భారీ మెజారిటీతో గెలుస్తున్నట్టు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసాయి. ఇప్పుడు వారి పత్రికలే లేని దానిని కుంభకోణంగా అభివర్ణిస్తే నమ్మే పరిస్థితి లేదని అన్నారు

అసలు కుంభకోణమో, స్కామో జరిగి ఉంటే వారి హయాంలోనే జరిగి ఉండాలి. పరిశ్రమల యజమానులు హక్కుల పొందాలంటే రిజిస్ట్రేషన్ విలువపై 100 శాతం చెల్లించాలని, అవి చేతులు మారితే 200 శాతం కట్టాలని జిఓలు ఇచ్చారని తెలిపారు

ఆ భూములు మరొకరి పరమైతే హక్కులు ఎలా కల్పిస్తారో వారికే తెలియాలి.

వారిచ్చిన యాజమాన్య హక్కులు ఉన్నవారికి భూ వినియోగ మార్పిడి చేసుకునే అవకాశం మాత్రమే మేం కల్పించాం. అని తెలిపారు

స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పరిశ్రమల కమిషనర్లు పరిశ్రమల సంఘాలతో

పలు దఫాలుగా చర్చలు జరిపిన మీదట 30 శాతం, 50 శాతం స్లాబులను ప్రతిపాదించార ని

సిఎం సోదరులు అగ్రిమెంట్లు చేసుకున్నారని నోటికొచ్చినట్లు మాట్లాడారు. వారెవరూ ప్రభుత్వంలో లేరు. పదేండ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా అభూత కల్పనలు ప్రచారం చేయడం దుర్మార్గం.అని చెప్పారు ఆధారాలేవైనా బయటపెడితే ప్రభుత్వం ఏమి చేయాలో అది చేస్తుంది. ఇప్పటికైనా ఆయన ఆలోచనల్లో మార్పు రావాలని కోరుకుంటున్నాం.

కన్వర్షన్ ఇంపాక్ట్ ఛార్జీల వల్ల రూ.4 వేల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు భావిస్తున్నాం. అది కూడా అందరూ దరఖాస్తు చేసుకుంటేనే.

యాజమాన్య హక్కులు లేనివారు కన్వర్షన్ కు దరఖాస్తు చేసుకోలేరు.

ఆర్థిక అరాచకత్వానికి పాల్పడి వెళ్లి పోతే రెండేళ్లుగా దానిని సరిదిద్దుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.అని చెప్పారు

రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు గండికొట్టాలని చూడటమే బిఆరెస్ ప్రధాన కార్యక్రమంగా మారింద ని అన్నారు

హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నాం. ప్రతిపక్షంగా సహకరించక పోయినా ఫర్వాలేదు. అబద్ధాలతో ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయొద్దు. బెదిరింపు ధోరణులు మానుకోవాలని

ఓఆర్ ఆర్ లోపల ఉన్న పరిశ్రమలను వెలుపలకు తరలిస్తామని మొదటి నుంచి చెబుతున్నాం. గాలి, నీరు కాలుష్యం లేకుండా చేయడానికి పరిశ్రమలను బయటకు తరలిస్తున్నాం.అని

పరిశ్రమలను ఆకర్షించడానికి కొన్ని రాష్ట్రాలు ఎకరం భూమిని 99 పైసలకే కేటాయించడం చూస్తున్నాం. విద్యుత్తు, పన్ను రాయితీలను 20 ఏళ్ల పాటు ఇస్తున్నారు. మన దగ్గర భూముల విలువ ఎక్కువ, లభ్యత కూడా తక్కువ. అయినా పరిశ్రమలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉండాలని అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం.

పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వస్తే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రాష్ట్రం కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంద న్నారు

# భారతీయులంతా కలిసిమెలిసి జీవిస్తున్నారు

## బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 21 తెలుగు వెలుగు**

దేశంలో విభిన్న సంస్కృతి సంప్రదాయాలు, వేషధారణ ఉన్నప్పటికీ భారతీయులంతా కలిసిమెలిసి జీవిస్తున్నారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ పరంపరను కొనసాగించాలని, దేశాన్ని పునర్నిర్మించాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' అంటూ పిలుపునిచ్చారు. ఇందుకోసం గత 11 ఏళ్లుగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. కాశీ-తెలుగు సంగం, కాశీ-తమిళ్ సంగం, సౌరాష్ట్ర-తమిళ్ సంగం, కశ్మీర్-తమిళ్ సంగం వంటి అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించుకున్నాం అని అన్నారు

రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముజీ గారు కళామహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. గతేడాది బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఉత్తర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, కళల మేళవింపుతో కళా మహోత్సవ్ నిర్వహించుకున్నాం. ఈ ఏడాది పశ్చిమ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ప్రతిబింబించేలా కళా మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా జంట నగరాల ప్రజలు పాల్గొనాలని కోరుతున్నా న ని

ఒక్కో రాష్ట్రం సంస్కృతులు, సంప్రదాయాల గురించి వేరే రాష్ట్రాలు తెలుసుకుంటే ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతారు. ఒకరి సంస్కృతిపై మరొకరికి గౌరవం పెరుగుతుంది. ఇందులో భాగంగా బతుకమ్మ, బోనాలు పండుగలను ఢిల్లీలోని తెలంగాణ భవన్, బెంగళూరు, అహ్మదాబాద్, ముంబైలో కూడా నిర్వహించుకుంటున్నాం ని అన్నారు

తెలుగు రాష్ట్రాల నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్ పేరుతో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు వెళు న్నారు. అక్కడి నుంచి మన హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న రిసార్టుల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ జరుగుతున్నాయి. ఇలా దేశ సంస్కృతి, సంప్రదాయాలు విస్తరిస్తున్నాయి. దీంతో ఒకరి సంస్కృతిపై మరొకరికి గౌరవ భావం పెరుగుతోందని

దేశంలోని చాలా చోట్ల.. అటునుంచి ఇటు, ఇటునుంచి అటు.. ప్రాచీన సంబంధాలున్నాయి. ఇవే ఇవాళ్టికీ మన 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' మరింత బలోపేతం చేస్తున్నాయి. రైల్వేస్టేషన్లలో, బస్ స్టేషన్లలో.. స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించేలా.. 'వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్'కు ఆదరణ పెరుగుతోందని అన్నారు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 'వోకల్ ఫర్ లోకల్'ను ఇది బలోపేతం చేస్తోంది. ప్రతి రాష్ట్రం తమ ఉత్పత్తులను, సంస్కృతులను, ఆహార పద్ధతులను ప్రమోట్ చేస్తున్నాయి. ప్రాచీన కాలం నుంచి తెలంగాణ కళంకారీ కళకు, చేనేతకు ప్రసిద్ధి గాంచింది. కేంద్రప్రభుత్వం కూడా మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని

మన నేతన్నల శ్రమకు సరైన గుర్తింపును అందిస్తూ దేశీయ, అంతర్జాతీయ ఎగ్జిబిషన్లలో పాల్గొనేలా సంపూర్ణ సహకారం అందిస్తోంది. తెలంగాణకు చెందిన దాదాపు 20 మంది చేనేత కార్మికులు మన నేత కళను ఆస్ట్రేలియా, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాల్లో జరిగిన ఎక్స్‌పోలో ప్రదర్శించార ని

తెలంగాణ అంతర్జాతీయ చేనేత హబ్‌గా రూపుదిద్దుకుంటోంది. ఇక్కడి కళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. మన దగ్గర ఉన్న 17వేలకు పైగా హ్యాండ్లూమ్స్, దాదాపు 48వేల నేతన్నలు, అనుబంధ కార్మికులు మన చేనేత రంగానికి గొప్ప ఆస్తులు. వీరి కారణంగానే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణ పేట కాటన్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, తేలియా రుమాల్, వరంగల్ తివాచీకి జీఐ ట్యాగ్ లభించిందని తెలిపారు

# భూభాగం వేరైనా, మనసులు మాత్రం దగ్గరగా ఉంటాయి

## తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 21 తెలుగు వెలుగు**

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి, అన్ని చిత్ర దర్శకులకు, అతిథులకు, ఇక్కడికి విచ్చేసిన అందరికీ నమస్కారం.అని ఈ ఫెస్టివల్లో ఉండటం నాకు నిజంగా చాలా ఆనందంగా ఉంది. సినిమా గురించి నేను ఎప్పుడూ ఒకే విషయం అనుకుంటాను. మనిషి ఎక్కడి నుంచి వచ్చాడు. ఏ భాష మాట్లాడుతున్నాడు అనేది సినిమాకు పెద్ద విషయం కాదు. కథ నచ్చాలి, భావం కలిసిరావాలి అంతే. ఈరోజు ఇక్కడ అదే బాగా కనిపిస్తోంది... నార్త్ ఈస్ట్ వాళు ,, తెలంగాణ వాళ్లు పక్కపక్కన కూర్చుంటే చూడటానికి చాల ఆహ్లాదభరితంగా ఉన్నది. భూభాగం వేరైనా, మనసులు మాత్రం దగ్గరగా ఉంటాయని తెలిపారు సినిమా యొక్క మేజిక్ ఏంటంటేమనుషుల కంటే కథలు వేగంగా ప్రయాణిస్తాయి, కథల కంటే భావాలు ఇంకా వేగంగా చేరతాయి.. నార్త్ ఈస్ట్ కొండల్లో తీసిన సినిమా... నల్లగొండలో కూర్చుని చూసే వ్యక్తిని కూడా అదే రీతిగా తాకుతుంది. ఇదే సినిమాకు ఉన్న బలం.అని చెప్పారు మరొక విషయం %-% హైదరాబాద్ కి వచ్చే వాళ్లు అందరూ ఒక మాట చెబుతారు: "సార్, ఈ నగరం సొంతఇంటిలానే ఉన్నది". నిజమే... హైదరాబాద్లో ఉన్న ఆత్మీయత అలాంటిదే. ఉదయం మీరు ఇక్కడికి కొత్తవారై వచ్చినా... సాయంత్రానికి స్నేహితులు దొరుకుతారు, తినడానికి బెస్ట్ బిర్యాని కూడా దొరుకుతుంది. మా



హైదరాబాదీలు అలాంటివారు %-% వచ్చారంటే వాళ్లను ఇంటి వాళ్లలా చూసుకుంటార ని ఇదే ఆత్మీయత సినిమాలను కూడా ఇక్కడ పెంచింది. రామోజీ ఫిల్మ్ సిటీని మీరు చూస్తే అర్థమౌతుంది- ప్రపంచంలోనే పెద్ద స్టూడియో. ఎన్నో కలలు అక్కడ నిజమయ్యాయి. అక్కడ పనిచేసే టెక్నిషియన్ల శ్రమ వల్లే మనం పెద్ద తెర మీద చూసే మాయ జరుగుతోందని తెలిపారు ప్రభుత్వం గా మా లక్ష్యం ఏమిటంటే ఈ సినీ వాతావరణాన్ని మరింత సులభంగా, సహాయకరంగా మార్చడం. పెద్ద మాటలు చిన్న చిన్న సౌకర్యాలు - షూటింగ్ కి వెళ్లే రోడ్లు బాగుండాలి, అనుమతులు త్వరగా రావాలి, ప్రక్రియలు సులభంగా ఉండాలని "తెలంగాణలో షూట్ చేద్దాం... ఇక్కడే బావుంటుంది" అనిపించడం మా అసలు టార్గెట్ అని సినిమా అలా స్టూడియోలో మాత్రమే కాదు, హైవేల్లో, అటవీ ప్రాంతాల్లో, గ్రామాల్లో ఎక్కడైనా పుడుతుంది. అందుకే మేము రోడ్లు, కనెక్టివిటీని మెరుగుపరుస్తున్నాం అంటే... అది కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్ కాదు, కొత్త సినిమా లొకేషన్లకు దారుల ని . నార్త్ ఈస్ట్ సినిమాల విషయం వస్తే... అవి ఒక ప్రత్యేకమైన అందాన్ని తీసుకువస్తాయి. ప్రకృతి, కథ, కలలు - ఇవన్నీ కలిసిపోతాయి. చూసిన వాళ్లకు హృదయానికి తగిలే విలువ ఉంటుందని చెప్పారు . ఇక్కడికి వచ్చిన నార్త్ ఈస్ట్ దర్శకులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు. మీ కథలను మా నగరంతో పంచుకోవడం %-% ఇది మా కోసం గౌరవం.అని ఇక్కడ ఉన్న యువ దర్శకులకు ఒక మాట చెప్పాలి %-% ఇలాంటి ఫెస్టివల్స్ నే మీకు పెద్ద అవకాశాలు ఇస్తాయి. ఇక్కడే కలిసిన స్నేహం రేపు ఒక మంచి ప్రాజెక్ట్ అవుతుందని తెలిపారు మీ కలలు పెద్దవిగా పెట్టుకోండ ని హైదరాబాద్ పెద్ద కలలకు పెరిగే స్థలం.అని

తెలంగాణ ఆ కలలకు మద్దతు ఇచ్చే రాష్ట్రం.

మీరు రండి, పని చేయండి - మేము ఉన్నాం.అని

. ఈ రోజు మనం సినిమాను మాత్రమే కాకుండా, రెండు ప్రాంతాల మధ్య ఉన్న ఆప్యాయతను కూడా సెలబ్రేట్ చేస్తున్నాం. దూరంగా ఉన్నా... మనసులు మాత్రం ఎంత దగ్గరగా ఉన్నాయో ఈ ఫెస్టివల్ చూపిస్తోంద ని అన్నారు ఈ రెండు రోజులు మీ అందరికీ అద్భుతమైన అనుభవాలను తీసుకురావాల ని

సినిమాలు ఆస్వాదించండి, హైదరాబాద్ను ఆస్వాదించండి, ఈ బంధం ఇలా ప్రతి సంవత్సరం మరింత బలపడాల ని ఇంత గొప్ప కార్యక్రమానికి పూనుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి ధన్యవాదాలు...ప్రోగ్రాం విజయవంతం చేస్తున్న మా %ఖీణజ% చైర్మన్ దిల్ రాజు,%వీణ% ప్రియాంక,సిబ్బందికి అభినందనలు తెలిపారు

# రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన డిజిపి శ్రీ బి.శివధర్ రెడ్డి




**హైదరాబాద్: నవంబర్ 21:తెలుగు వెలుగు**

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము శుక్రవారం నాడు హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం లభించింది.రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. శివధర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా ఘన స్వాగతం పలికారు.

# అసత్య ఫిర్యాదులతో బెదరింపులకు గురి చేసిన దానయ్య గౌడ్‌పై ఫిర్యాదు..

## నిజమాబాద్ ఎక్సైజ్ సీఐ స్వప్న చేసిన ఫిర్యాదు మేరకు దానయ్యపై పోలీసులు కేసు నమోదు.

## ఈజీ మనీ కోసం.. కష్టపడ కుండా డబ్బులు దండుకోవడం పరిపాటిగా మారింది.

**హైదరాబాద్ నవంబర్ 21 తెలుగు వెలుగు**

బ్లాక్ మెయిల్ చేయడం, లేని ఫోని ఆరోపణలు, అసత్య ఆరోపణలతో ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని.. భారీగా ముడుపులు తీసు కుంటున్నా మీరు మా కొంత డబ్బు ఇవ్వాలని.. లేదంటే ముడపులు తీసుకుంటున్నారని లేఖల రాస్తామని.. ఫిర్యాదు చేస్తామని లేఖలను పంపిస్తూ డబ్బులు డిమాండ్ చేసిన ఘటన నిజామాబాద్‌లో వెలుగులోకి వచ్చింది.

తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు లేఖలను వారికే పంపి డబ్బులు ఇవ్వాలని డబ్బులు డిమాండ్ చేసిన ఢోర్వారు దానయ్య గౌడ్‌పై ఎక్సైజ్ మహిళ సీఐ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### వివరాల్లోకి వెళితే...

నిన్న మొన్నటి వరకు ఎస్టీఎఫ్ విభాగంలో పని చేస్తూ అక్రమార్కులకు నిద్ర లేకుండా చేసిన సీఐ పి.స్వప్న ఈ మధ్యనే నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సీఐగా బదిలీ అయ్యారు.

మద్యం షాపుల దరఖాస్తూలు, డ్రాల్లో బీజీగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణ కల్లుగీత వృత్తి సంఘం అధ్యక్షడు దానయ్య గౌడ్ నిజామాబాద్ సీఐ పి.స్వప్నకు ఫోన్ చేసి నాకు డబ్బులు కావాలి.. కాదంటే మీపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తానని పలుమార్లు ఫోన్ చేశాడు. మీరు నెలకు రూ.9.25లక్షల ముడుపులు తీసుకుంటున్నారని బెరిస్తూ మాకు డబ్బులు కావాలని బెదరించాడు.

దానయ్య బెదరింపులకు సీఐ భయపడక పోవడంతో ఫోన్లను ఎత్తడం సీఐ స్వప్న మానివేశారు.




ఫోన్లకు సీఐ స్వప్న భయపడడం లేదని భావించిన దానయ్య గౌడ్ మూడు పేజీల అవినీతి లేఖలను ఏసీబీకి రాస్తున్నట్లు రాసి.. ఆ లేఖలను సీఐ పంపించారు.

డబ్బులు ఇవ్వకుంటే ఈ లేఖలను ఏసీబీతోపాటు ఉన్నతాధికారులకు పంపిస్తానని బెదరింపులకు గురి లేఖలు పంపించాడు.

సీఐ స్వప్న దానయ గౌడ్ రాసిన లేఖలను నిజామబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి, ఈఎస్ మల్లారెడ్డికి పంపించి బెదరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు.

మరో అడుగు ముందుకు వేసిన సీఐ స్వప్న నిజమాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చ్తెతన్య వద్దకు వెళ్లి చెప్పారు.

డబ్బుల కోసం దానయ్య గౌడ్ చేసిన ఫోన్లు, రాసిన అసత్య ఆరోపణల లేఖలను పోలీసులకు చూపించి విషయాన్ని పోలీసులకు వివరించారు.

, ఈ బాగోతాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని భావించిన సీపి సాయి చ్తెతన్య నిజామాబాద్ మూడవ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాల్సిందిగా అదేశించారు.

సీఐ ఫిర్యాదు మేరకు పోలీసులు దానయ్య గౌడ్‌పై 308/4 ఎక్స్ట్రాన్స్ కేసు నమోదు చేశారు.

ఇదే దానయ్య గౌడ్ తెలంగాణ కల్లు గీతా వృత్తి సంఘం అధ్యక్షుడిగా చెప్పుకుంటు హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ యంత్రాంగాన్ని బెదరింపులకు గురి చేసిన సంఘటనలు కూడ వెలుగు చూసాయి.

తనను కూడ ఇలా బెదిరింపులకు గురి చేశాడని బాన్స్‌వాడ సీఐ దీలిప్‌కు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు.

ఈ దానయ్య గౌడ్ గత కొంత కాలంగా రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్, సిద్దిపేట్ ప్రాంతాల్లో అసత్య అరోపణలతో లేఖలు రాస్తూ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూళ్లు చేస్తున్న సంఘటనలు మా దృష్టికి వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు జె.హరి కిషన్‌తో మరికొంత డిప్యూటి కమిషనర్లు సంతాలు చేసి దానయ్య గౌడ్‌పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను కోరారు. సీఐ స్వప్న ఫిర్యాదు మేరకు దానయ్య గౌడ్‌పై పోలీసులు విచారణ చేపట్టారు. ఇలాంటిపై ఫిర్యాదు చేసిన సీఐ స్వప్నను ఎక్సైజ్ శాఖ అధికారులు అభినందించారు.

ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన దానయ్య గౌడ్ తో పాటు మరికొంతమంది బ్లాక్ మెయిలర్లు ప్రభుత్వ యంత్రాంగాన్నే బెదిరింపులకు గురిచేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

# 41 మద్యం బాటిళ్ల స్వాధీనం..

**హైదరాబాద్ నవంబర్ 21 తెలుగు వెలుగు**

గోవా, ఢిల్లీ నుంచి ఎయిర్ లైన్ ద్వారా తీసుక వచ్చిన ఎన్‌డీపీఎల్ ( నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్)ను ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి రోడ్డుపై తనిఖీలు చేపట్టి పట్టుకున్నారు.

వాహనాల తనిఖీల్లో 41 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తీసుక వచ్చిన మద్యాన్ని సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సూపర్డెంట్ అంజిరెడ్డి తెలిపారు .

